## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:359 | ఆదివారం ఆగస్ట్ 02, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం

# ఉత్తరాంధ్ర... ఇకపై ఉత్తమ ఆంధ్ర





## మోదీ, చంద్రబాబు చేతుల్లో కొత్త అభివృద్ధి యుగానికి నాంది

- భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్రకు కొత్త దశ
- ఎయిర్ పోర్ట్ కు నాడు కొబ్బరి కాయ కొట్టాం... నేడు గుమ్మడి కాయ కట్టాం
- మోదీ నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ అభివృద్ధి
- 8 ప్రాధాన్యతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- వంశధార-గోదావరి అనుసంధానిస్తాం

"మోదీ లాంటి నాయకుడు దేశానికి లభించడం అదృష్టం"

2047 వికసిత్ భారత్ మోదీతోనే సాధ్యం

--- భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు

### అభివృద్ధిని అడ్డుకున్న పార్టీ అడ్రస్ లేకుండా పోయింది



### ఉత్తరాంధ్రలో పెట్టుబడుల వెల్లువ

- 189 ప్రాజెక్టులకు రూ.6.13 లక్షల కోట్లు పెట్టుబడులు సమీకరణ
- 5.57 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు
- పర్యాటకం, ఫార్మా, రేర్ ఎర్త్స్, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి
- ఉపాధి కోసం వెళ్లే పరిస్థితి మారుతుంది --- ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు
- "ప్రధాని చేతుల మీదుగానే పోలవరం... అమరావతి"
- 2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం
- 2028 నాటికి అమరావతి తొలి దశ పూర్తి చేసి ప్రధానితో ప్రారంభం చేస్తాం

ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర దశ–దిశ మారబోతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారమని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన జీఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇద్దరూ ఉత్తరాంధ్ర వారేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని ముఖ్యమంత్రి అన్నారు.

2లో

## 'నాకు 15 ఏళ్లే.. క్షమించండి మోదీజీ'



2లో

"నాకు 15 ఏళ్లే.. మోదీజీ క్షమించండి" అంటూ ఒక బాలిక మాట్లాడిన వీడియో నెట్టింట్లో వైరల్ అవుతోంది. పేపర్‌లీక్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు చేసిన నిరసనల్లో భాగంగా ప్రధాని మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు ఆ బాలికపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె తన తప్పు తెలుసుకుని క్షమాపణలు చెప్పినట్లు తెలుస్తోంది.

## సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు



2లో

## ఆడబిడ్డల థింసా నృత్యం..

### రాష్ట్రానికే గర్వకారణం: చంద్రబాబు



అమరావతి: భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆడబిడ్డలు ప్రదర్శించిన థింసా నృత్యం రాష్ట్రానికే గర్వకారణమని సీఎం చంద్రబాబు అన్నారు. 13 వేల మందికిపైగా నృత్యం చేసి.. ప్రపంచ రికార్డు నెలకొల్పారని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ ప్రదర్శన మన సంప్రదాయాలు, భవిష్యత్ ఆకాంక్షలను చాటి చెప్పిందన్నారు. అద్భుత ప్రదర్శన చేసిన మహిళలు, చిన్నారులకు, వారి గురువులకు ధన్యవాదాలు తెలిపారు. మన వారసత్వం అభివృద్ధి పథంలో వెళ్లడమే నిజమైన ' వికాస్ భీ – విరాసత్ భీ' స్ఫూర్తి అని అన్నారు.

## తనను దూషించే వారిని కూడా క్షమించే గుణం మోదీది: పవన్



### 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను మోదీ సాకారం చేస్తున్నారని పవన్ కల్యాణ్ వ్యాఖ్య.

భోగాపురం: 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను ప్రధాని మోదీ సాకారం చేస్తున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని మోదీ జాతికి అంకితం చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ మాట్లాడారు."తెలుగుజాతి ఎవరికీ తలవంచదని అల్లూరి గర్జించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్ పోర్టు సరికొత్త అధ్యాయం. చంద్రబాబు మార్గదర్శకత్వంలో ఏపీ అగ్రగామి రాష్ట్రంగా అభివృద్ధి చెందుతోంది. దేశ ప్రగతికి మౌలిక వసతుల కల్పనే కీలకమని ప్రధానికి తెలుసు. అందుకే.. రైల్వే జోన్ ఇచ్చి ఇక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్ దిశగా నడిపిస్తున్నారు. కష్టపడి పనిచేస్తున్న ప్రధానికి చాలా అవమానాలు ఎదురయ్యాయి. దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలంటే ఎంత కష్టమో ఆలోచించాలి. దిల్లీ జంతర్‌మంతర్‌లో ప్రధానిని విమర్శిస్తుంటే చాలా బాధపడ్డా. ఎన్ని బాధలు పడ్డా.. వెనక్కి లాగుతున్నా.. మోదీ ఎక్కడా భయపడలేదు. కాయలు కాసే చెట్టుకే రాళ్ల దెబ్బలు తగలడం సహజం. తనను దూషించే వారిని కూడా క్షమించే గుణం మోదీది. సెలవు తీసుకోకుండా పనిచేస్తున్న ప్రధానికి మనం ఏం ఇవ్వగలం. దేశానికి ఇలాంటి ప్రధాని రావడం మనందరి అదృష్టం" అని పవన్ అన్నారు. కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబుతో పాటు పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు పాల్గొన్నారు.

## జాతీయత పరిశీలించిన తర్వాతే విదేశీయుల డిపోర్టేషన్



2లో

దిల్లీ: జాతీయత నిర్ధరించుకున్నాకే విదేశీయులను వారి స్వదేశాలకు డిపోర్ట్ చేస్తామని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెల్లడించింది. ఎవరైనా వ్యక్తుల జాతీయతను ధృవీకరించడానికి విదేశాలు అంగీకరించకపోతే వారిని బహిష్కరించడం. సాధ్యం కాదని పేర్కొంది. అస్సాంలో విదేశీయులుగా ప్రకటించిన వ్యక్తులను బహిష్కరించకుండా..

## అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ మెట్రోలో అవయవాల తరలింపు



2లో

## సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

### బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



యువతరం కొత్త తరహాలో దిల్లీలో కదం తొక్కిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారని చెప్పారు. వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం. అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు. సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు. వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు. 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు చూడటం లేదు. నేటి యువత న్యూస్‌ను రీల్స్ రూపంలో చూస్తోందని కేటీఆర్ అన్నారు.

2లో

## తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమైంది: మంత్రి తుమ్మల



హైదరాబాద్: తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీఎం నిర్ణయాలకు అనుగుణంగా నియామకాలు జరుగుతాయన్నారు. ఆశావహులు తమ పేర్లను పీసీసీకి పంపాలని సూచించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకాలు త్వరలో చేపడతామన్నారు. వివిధ నామినేటెడ్ పోస్టుల భర్తీని దశలవారీగా పూర్తి చేస్తామని, సహకార సంఘాల పాలకవర్గాల పోస్టులను కూడా భర్తీ చేస్తామని పేర్కొన్నారు.

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చ

### విద్వేషపూరిత ప్రసంగాలపై అసెంబ్లీలో బిల్లు: పొన్నం



తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. సెలక్ట్ కమిటీ ఛైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదికను సమర్పించే దిశగా ఈ కమిటీ కార్యాచరణ రూపొందించనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు పాల్గొన్నారు. మరోసారి హేట్ బిల్, స్పీచ్ బిల్లు కాపీలను సభ్యులందరికీ ఛైర్మన్ పొన్నం ప్రభాకర్ ఇచ్చారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. వారం రోజుల్లో మరోసారి తమ కమిటీ సమావేశం కానుందని తెలిపారు.

2లో

# సంపాదకీయం

## ‘సర్’లో సర్వమూ నిరంకుశత్వమే

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రతో పాటు తెలంగాణలో మొదలైన ‘సర్’ (ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ) కార్యక్రమం ప్రజల్లో తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తోంది. ఓటర్ కార్డు ఉంది కాబట్టి మా ఓటుకు ఏ ఢోకా లేదని చదువుకున్న మధ్యతరగతి వాళ్ళు, ప్రతిసారీ జరిగినట్లే ఇప్పుడు కూడా ఓటర్ నమోదు జరిగిపోతుందని శ్రామికవర్గ ప్రజలు, అసలిందంతా ముస్లిం ఓటర్లను తీసెయ్యటానికి కాబట్టి మనకేం కాదని ముస్లిమేతరులు భావిస్తున్నారు. ఇప్పటికే బిహార్, బెంగాల్‌లో జరుగుతున్న పరిణామాలను గమనించిన ప్రజలు, ముఖ్యంగా ముస్లిం మైనారిటీలు భయాందోళనలో ఉన్నారు.

గత సంవత్సరం ఎన్నికల సంఘం-- దేశం మొత్తం మీద ఈ ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ చేపడతామని, 2002లో ఇటువంటి ప్రత్యేక సవరణ జాబితా విడుదల చేశామనీ, దాని తర్వాత ఇప్పుడు చేస్తున్నామనీ ప్రకటించింది. వెనక్కి తొంగి చూస్తే, అప్పటి జాబితా తయారీకి ప్రచార ప్రయత్నం 1999లో ప్రారంభమైందని, 2003లో జాబితాను ప్రచురించారని తెలుస్తుంది. దీనివల్ల ఓటర్లు ఇబ్బందులు పడిన సమాచారం కానీ, అంతకు ముందు ఓటర్ల జాబితాతో లింకు చేసుకోవాలని, లేక తమ తల్లిదండ్రుల పేర్లతో లింకు చేసుకోవాలని, లేని వాళ్ళు సాక్ష్యాధారాలు ఇవ్వాలనే షరతులు కూడా మనకు అప్పటి వార్తల్లో కనిపించవు.

జరుగుతున్న ప్రత్యేక ‘సమగ్ర’ ఓటర్ల జాబితాలోని షరతులు, రెండు దశాబ్దాల ముందటి జాబితాతో తప్పనిసరిగా లింకు చేసుకోవాలనే నియమం, ఓటర్ల గుర్తింపు పత్రాల సమర్పణ మొదలైనవి మనకి ‘ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950’లో కానీ, ‘ఓటర్ల నమోదు నియమాలు 1960’లో గానీ దొరకవు. ఇవన్నీ ‘అవస రానికి తగ్గట్లు ప్రమాణాలని పెట్టొచ్చు’ అని చట్టంలో ఉన్న నియమాన్ని ఎన్నికల సంఘం విస్తృతంగా, నిరంకుశంగా విస్తరించి తయారుచేసిన ఫలితం.

విదేశీ చొరబాటుదారులు ఓటర్ గుర్తింపు కార్డులు తెచ్చుకుని తమ ఓట్ల ద్వారా రాజకీయాలని శాసిస్తున్నారనే ప్రచారోద్యమం భారతీయ జనతా పార్టీ విపరీతంగా చేస్తూ వస్తోంది. 2018లో అస్సాంకున్న సంక్లిష్ట వలసల చరిత్ర నేపథ్యంలో, ఎప్పటి నుంచో ఒప్పుకున్న డిమాండ్‌ని అనుసరించి రాష్ట్ర పౌరుల జాబితా తయారు చేస్తే, ముస్లింల కన్నా హిందువులు ఎక్కువగా తొలగింపబడ్డారు. దాంతో అసలు ఇక్కడ కాదు, దేశమంతా చొరబడ్డారు అంటూ జాతీయ పౌరుల జాబితా తయారు చేస్తామని 2019లో ప్రకటించారు. పౌరసత్వ చట్టాల్లో మతపరమైన ప్రమాణాలని ప్రవేశపెడితే అంతర్జాతీయ నిరసనతో పాటు దేశవ్యాప్త ప్రతిఘటన రావటంతో కొంత కాలం వెనక్కి తగ్గారు. కానీ, ఈవీఎంలతో పాటు, ఓటర్ల జాబితాను ఎంత తారుమారు చేసినా 2024 ఎన్నికల్లో ఎదురుదెబ్బ తినటంతో, 2025లో ఈ ఆయుధాన్ని కొత్త రూపంలో ప్రచారంలోకి తెచ్చారు. ఓటర్ల జాబితా నుంచి విదేశీ ఓటర్లని ఏరివేస్తామంటూ పౌరసత్వంతో దీన్ని జత చేశారు. ఒకప్పుడు అస్సాంకి మాత్రమే పరిమితమైన ఈ పౌరసత్వ పరీక్షని ఇప్పుడు అందరికీ వర్తింపజేస్తున్నారు. భారత పౌరసత్వ చట్టం బ్రిటిష్ ఇండియా విభజన నేపథ్యంలో ఏర్పడటంతో మొదటి నుంచీ కొన్ని షరతులు ఉంటూ వచ్చాయి. అస్సాం ఒప్పందం తర్వాత, 1986లో తెచ్చిన పౌరసత్వ చట్ట సవరణలో... భారత పౌరులు కావాలంటే పుట్టుకతో పాటు, కనీసం తల్లి గానీ, తండ్రి గానీ పౌరులు అయ్యుండాలనే నిబంధన, ఆ తర్వాత 2003లో తల్లిదండ్రులు ఇద్దరూ కూడా పౌరులు అవటమే గాక, అక్రమ వలసదారులు అయ్యుండకూడదని, అటువంటి వారిని ‘విదేశీయులుగా’ పరిగణించి ‘నిర్బంధ శిబిరాలకు’ తరలించాలనే నిబంధన తెచ్చారు. ఈ సవరణలని కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీల వాళ్ళు సమర్థించారు.

పౌరులు కాని వాళ్ళు ఓటర్ల జాబితాలో ఉండకూడదు అనే నియమం తప్ప, ఈ పౌరసత్వ చట్టాలకు, పౌరసత్వ నిర్ధారణ ప్రక్రియకు, ఓటర్ల జాబితాతో, దాని సవరణతో ఏ చట్టపరమైన సంబంధం లేదు. అయితే, ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణలో ఈ ‘వంశ పారంపర్యత’ నిరూపణకు కేంద్ర స్థానం ఇచ్చారు. ప్రతి ఓటర్‌ని, 2002 జాబితాతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ తమ సంబంధాన్ని నిరూపించుకోవాల్సిందిగా కొత్త నియమం తెచ్చారు. అంటే, తాము గానీ, తమ తల్లిదండ్రులు, అమ్మమ్మ, తాతలు 2002 ఓటర్ల జాబితాలో ఉన్నారని చూపెట్టాలి. దీన్నే మాపింగ్ అంటారు. మనం, మన చుట్టాలు 2002 జాబితాలో లేకపోతే మనకి ఎన్నికల సంఘం నుంచి ముసాయిదా జాబితా తయారీ తర్వాత నోటీసు వస్తుంది. అప్పుడు మన స్థానిక ఎన్నికల ఆఫీసర్ దగ్గరికెళ్లి మనం ఇక్కడే పుట్టామనీ, చదివామనీ, లేదా ప్రభుత్వం మనని గుర్తించిందని సరిపడే సాక్ష్యాలని ఎన్నికల సంఘం చెప్పిన 11 పత్రాలు, ఇతర సాక్ష్యాల ద్వారా చూపెట్టి మన అర్హతని నిరూపించుకోవాలి. అలా చెయ్యలేకపోతే, మనం పూర్తి ‘అనుమానా స్పదులు’గా మారతాం.అందరికీ ఉండే రేషన్ కార్డు, వివిధ రకాల సంక్షేమ కార్డులని, ఎవరైనా డబ్బులిచ్చి సంపాదిస్తారన్న నెపం మీద ఈ 11 పత్రాలలో వాటిని చేర్చలేదు. ఈ పత్రాల్లో అస్సాం పౌరసత్వ జాబితా, ఫారెస్టు రైట్స్ పత్రం, 10వ క్లాస్ సర్టిఫికెట్ అతి తక్కువమందికి ఉంటే.. పర్మినెంట్ రెసిడెంట్ సర్టిఫికెట్, ఫ్యామిలీ రిజిస్టర్ ఎవరికీ ఉండవు. అసలు ఈ ఫ్యామిలీ రిజిస్టర్ ఏమిటో ఇప్పటికీ చాలామంది అధికారులకే తెలియదు. రాజస్థాన్‌లో ఉన్నాయని వినికిడి. స్కూలు డ్రాప్‌ఔట్స్‌కి మిగిలిన ఆరింటిలో కుల ధ్రువీకరణ పత్రం కూడా ఉండదు. వీటన్నింటితో పాటు బెంగాల్ ఎన్నికల తర్వాత లాజికల్ డిస్క్రిపెన్సి పేరుతో కొత్త ‘తొలగింపు ప్రమాణాలు’ తెచ్చారు. మన పేరు, వివరాలు, ఓటర్ జాబితాలోనూ, అధికారిక పత్రాల్లోనూ ఏ తప్పులు లేకుండా సరిగ్గా సరిపోవాలి. తల్లులకు, పిల్లలకు మధ్య వయసులో తేడా 15ఏళ్ల కంటే తక్కువ ఉండకూడదు. అన్ని కార్డులు, జాబితాల్లో తండ్రి పేరు సరిగ్గా ఒకలాగే ఉండాలి.

# ఉత్తరాంధ్ర... ఇకపై ఉత్తమ ఆంధ్ర











మొదటి పేజీ తరువాయి

**భోగాపురం, ఆగస్టు 1(సదా మీకోసం) :**

**ఉత్తరాంధ్రకే వలస వచ్చే రోజులొచ్చాయి**

ప్రధాని మోదీ సహకారంతో... కేంద్రం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించామని, వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్ నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోదీనేనని చెప్పారు. అలాగే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కలిగించి...స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం సాధించేలా ప్రధాని సహకరిస్తున్నారని సీఎం తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని సహకరించారన్నారు. మూడేళ్లల్లో రూ.2,784 కోట్లతో 8 సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు వచ్చాయని... దానికి నిధులు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని, వంశధార--గోదావరి అనుసంధానం కూడా చేపడతామని వెల్లడించారు. పర్యాటకం, ఫార్మా, రేర్ ఎర్త్ ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రధాని చేతుల మీదుగానే పోలవరం...**

**అమరావతి**

విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి కేంద్ర సహకారం అందించిన ప్రధాని మోదీకి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింప చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. ఒకప్పుడు “ఎర్రబస్సే రాదు” అని వెక్కిరించిన చోట నేడు ప్రపంచస్థాయి ఎయిర్‌బస్ దిగుతోందని, అభివృద్ధిని అడ్డుకున్నవారు అడ్రస్ లేకుండా పోయారని వ్యాఖ్యానించారు.

**మోదీ విధానం ‘నేషన్ ఫస్ట్’**

ప్రపంచం ఐటీ నుంచి ఏఐ వైపు అడుగులు వేస్తున్న సమయంలో దేశానికి ప్రధాని మోదీ లాంటి సమర్థ నాయకుడు అవసరం ఉందని సీఎం అన్నారు. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ను నాలుగో స్థానానికి తీసుకొచ్చారని కొనియాడారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన నాయకుడు మోదీనేనని అన్నారు. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతన్న యుద్దాల వల్ల భారత దేశంపై ఆ ప్రభావం పడకుండా చూడడంలో ప్రధాని మోదీ సక్సెస్ అయ్యారని గుర్తు చేశారు. వివిధ దేశాల ప్రజలు సరైన నాయకత్వం కోసం.. సరైన నాయకుడు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో... భారత దేశానికి మోదీ రూపంలో అద్భుతమైన నాయకత్వం లభించిందని... ఇది దేశ ప్రజల అదృష్టమన్నారు. క్లిష్ట కాలంలో కూడా 144 కోట్ల భారత ప్రజల ఆశలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాని మోదీ ఒక్కరి వల్లే సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు. మోదీని విమర్శించే వారికి కూడా ఆయన చేసిన మంచి... దేశానికి చేసిన సేవలు తెలుసని చెప్పారు. ప్రధాని మోదీకి దేశ ప్రజలందరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తన ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో నరేంద్ర మోదీ వంటి నాయకుణ్ని చూడలేదని, “రైట్ టైమ్... రైట్ ప్లేస్... రైట్ మ్యాన్” మోదీయేనని వ్యాఖ్యానించారు.

**ఎయిర్ పోర్ట్ టెర్మినల్లో కళాకృతులను ఆసక్తిగా తిలకించిన ప్రధాని**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్‌ను ప్రారంభించిన అనంతరం చెక్-ఇన్ హాల్, ఆధునిక ప్రయాణికుల సదుపాయాలు, సాంకేతిక వ్యవస్థలను పరిశీలించారు. విమానాశ్రయ మాస్టర్ ప్లాన్, ఏవియేషన్ హబ్, ఏవియేషన్ ఎడ్యుసిటీ నమూనాలను జీఎంఆర్ ప్రతినిధులు వివరించారు. టెర్మినల్‌లో ఏర్పాటు చేసిన భారీ వీడియో వాల్‌లో ప్రదర్శించిన ఉత్తరాంధ్ర చరిత్ర, ప్రముఖ పుణ్యక్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రికి వివరించారు. విమానాశ్రయ ప్రాంగణంలోని తెలుగు కళా సంపదను ప్రతిబింబించే కళాఖండాలను ప్రధాని ఆసక్తిగా తిలకించారు. టెర్మినల్ నుంచి ఓపెన్‌టాప్ జీపులో సభా వేదికకు చేరుకునే మార్గం మధ్యలో గిరిజన మహిళలు.. విద్యార్థినులు చేసిన థింసా నృత్యంతో ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగత పలికారు. సభా ప్రాంగణానికి చేరుకున్న ప్రధానమంత్రికి ప్రజలు జాతీయ జెండాలు ఊపుతూ కరతాళధ్వనులతో స్వాగతం పలికారు. సభా వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొందూరు ఖాదీ శాలువాతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కలిసి ఉత్తరాంధ్ర కళా వైభవానికి ప్రతీక అయిన బొబ్బిలి వీణను ప్రధానమంత్రికి జ్ఞాపికగా అందజేశారు. ఓపెన్ టాప్ జీపులో ప్రధాని మోదీ వెంట ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఉన్నారు. వేదికపై గవర్నర్ అబ్దుల్ నజీర్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**చంద్రబాబు కృషితోనే ఏపీకి పెట్టుబడుల వెల్లువ: ప్రధాని ప్రశంసలు**

రాత్రింబవళ్లు కష్టపడి పరిశ్రమలను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఫలితంగానే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని ప్రధాని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబుల్ ఇంజిన్ సర్కార్‌లో కీలక భాగస్వాములుగా ఉన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పెట్టుబడులు--ఉపాధి--అభివృద్ధి అనే లక్ష్యంతోనే ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు. పెట్టుబడులు పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని, ఉత్పత్తి పెరిగితే ఎగుమతులు పెరుగుతాయని, ఎగుమతులు పెరిగితే ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, చివరికి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదే అభివృద్ధి నమూనాను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని ప్రధాని మోదీ ప్రశంసించారు.

## జాతీయత పరిశీలించిన తర్వాతే విదేశీయుల డిపోర్టేషన్

మొదటి పేజీ తరువాయి

నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఒక పిటిషన్‌పై విచారణలో భాగంగా హోంమంత్రిత్వ శాఖ న్యాయస్థానాని (ాబజూతీవఎవ జశీబతీ)కి ఈ విషయాన్ని వెల్లడించింది.

ఒక విదేశీయుడికి శిక్ష లేదా కోర్టు విచారణలు పూర్తయిన తర్వాత.. ఆ వ్యక్తి వద్ద చెల్లుబాటు అయ్యే ప్రయాణ పత్రం లేదా పాస్‌పోర్ట్ ఉండి, వారిపై మరే ఇతర క్రిమినల్ కేసు పెండింగ్‌లో లేనట్లయితే వారిని బహిష్కరించవచ్చని కేంద్రం వెల్లడించింది. వారిని దేశం నుంచి డిపోర్ట్ చేసే ముందు సంబంధిత దేశ రాయబార కార్యాలయం నుంచి జాతీయత ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

ఇక్కడ ఉమ్మివేసి.. విదేశాల్లో పరిశుభ్రంగా ఉంటారా..?

మరో వైపు గతేడాది నుంచి ఇప్పటివరకు అమెరికా మొత్తం 4,840 మంది భారతీయులను వెనక్కి పంపించిందని ఇటీవల విదేశాంగశాఖ వెల్లడించింది. రష్యా సైన్యంలో ఇంకా సుమారు 24 మంది భారతీయులు పనిచేస్తున్నట్లు గుర్తించామని, వారిని తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపింది. ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా ఇప్పటివరకు 139 మందిని వెనక్కు తీసుకువచ్చామని, మరో 24 మంది ఇంకా అక్కడే ఉన్నారని పేర్కొంది.

## ‘నాకు 15 ఏళ్లే.. క్షమించండి మోదీజీ’

మొదటి పేజీ తరువాయి

“నిరసనల్లో భాగంగా కొందరి ప్రభావానికి లోనైన నేను ప్రధానికి వ్యతిరేకంగా చెడు మాటలు మాట్లాడాను. నా వయసు 15 ఏళ్లు. నేను చేసిన పని క్షమించదగినది కాదు. ఇంతకు ముందెప్పుడూ ఇలా చేయలేదు. ఇక ముందూ చేయను. నా మాటలకు సిగ్గుపడుతున్నాను. యావత్ దేశానికి క్షమాపణలు చెప్తున్నాను. నన్ను క్షమించండి” అని బాలిక ఆ వీడియోలో మాట్లాడింది.

**నిరసనకారులు మన పిల్లలే!**

ఆమెపై నోయిడా పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఆమె వ్యాఖ్యలు ప్రధాని పదవిని అగౌరవపర్చేలా, శాంతియుత పరిస్థితులకు భంగం కలిగించేలా ఉన్నాయంటూ అందిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదైంది. అయితే ఆ ఫిర్యాదులో ఆమె వయసు 25 ఏళ్లు అని ప్రస్తావించగా.. వీడియోలో మాట్లాడిన బాలిక తన వయసును 15 ఏళ్లుగా వెల్లడించింది. జంతర్‌మంతర్‌లో నిరసన సందర్భంగా తనను తిట్టిన విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధాని మోదీ ఇన్‌స్టాలో కొన్ని గంటలముందు వీడియో పోస్టు చేసిన సంగతి తెలిసిందే. “యవ్వన దశలో ఇలాంటి తప్పిదాలు జరుగుతుంటాయి. పసితనం అంటే అదే. నేను వాళ్లను క్షమిస్తున్నా” అంటూ మోదీ తన పోస్టులో పేర్కొన్నారు.

తన కుమార్తె మాట్లాడిన భాషపై ఆ అమ్మాయి తల్లి కూడా స్పందించారు. “పోలీసు అధికారులకు ఇప్పటికే క్షమాపణ లేఖ ఇచ్చాం. జరిగినదానికి మేం ఎంతగానో చింతిస్తున్నాం” అని మీడియాతో అన్నారు.ద

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చ

మొదటి పేజీ తరువాయి

వచ్చే సమావేశంలో సభ్యులందరీ నుంచి సూచనలను తీసుకుంటామని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. శాసనసభలో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా తమ కమిటీ నివేదిక సిద్ధం చేస్తుందని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలతో పాటు సమాజంలో పేరొందిన వారి సలహాలు తీసుకుంటామని అన్నారు. వ్యక్తుల గౌరవం కాపాడే విధంగా తమ కమిటీ నివేదిక ఉంటుందని వివరించారు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ మెట్రోలో అవయవాల తరలింపు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: అత్యవసర వైద్య చికిత్స కోసం అవయవాలు తరలించేందుకు హైదరాబాద్ మెట్రో అధికారులు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశారు. గచ్చిబౌలి కేర్ ఆస్పత్రి నుంచి సికింద్రాబాద్ కిమ్స్‌కు గుండె, ఊపిరితిత్తుల్ని తరలించేందుకు సహకరించారు. వైద్యులు 14 కి.మీ దూరంలోని కిమ్స్‌కు కేవలం 25 నిమిషాల్లో వాటిని విజయవంతంగా చేర్చారు. అత్యవసర ఆరోగ్య కార్యక్రమాల కోసం మెట్రో మద్దతిస్తుందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. ప్రాణాలు కాపాడే వైద్య చర్యలకూ తమ వంతు సహకారం ఉంటుందన్నారు.

## సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

మొదటి పేజీ తరువాయి




తెలంగాణలోనే ఎన్నో సందర్భాల్లో వార్తను వార్తలా రాయలేని పరిస్థితి లేదా..? ఒక అమ్మాయి మీద లైంగిక దాడి జరిగింది.. కేంద్ర మంత్రి కుమారుడు ఈ దుర్మార్గమైన పని చేశాడని ఆ అమ్మాయి తల్లీదండ్రులు వచ్చి ఫిర్యాదు చేస్తే వారం రోజులు ఏ మీడియా రిపోర్ట్ చేసింది..? సోషల్ మీడియానే లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో ’రాజ్యాంగం ? ప్రజాస్వామ్యం ? పత్రికా స్వేచ్ఛ’ అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. లగచర్లలో గిరిజనుల మీద అకృత్యాలు జరిగితే ఏ మీడియా రాసింది.. నేను ఈ మాట అంటున్నందుకు దయచేసి ఎవరూ ఏం అనుకోవద్దు.. వాస్తవాలు చెబితే చేదుగానే ఉంటాయి. ఈ రోజున్న పరిస్థితుల్లో డైరెక్టుగా శాసనసభలో, బయట ప్రభుత్వంలో ఉన్న పెద్దలు జర్నలిస్టుల పట్ల అసహనం వ్యక్తం చేస్తే కూడా ఏ మీడియా ప్రశ్నించింది.. ? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి విషయంలో విద్యార్థులు కదం తొక్కే దాకా ఏ మీడియా రాసింది..?ఎక్కడుంది పరిశోధనాత్మక జర్నలిజం.. ఉందా..? నేను ఈ మాట అంటే మీలో చాలా మందికి మళ్లీ నాలో అహంకారం కనబడొచ్చు. నేను ఉన్నది ఉన్నట్టుగా అడుగుతున్నా.. ఉన్నదా రాసే పరిస్థితి.. చెప్పే పరిస్థితి ఉన్నదా..? అందరి ముందటే అడుగుతున్నా స్వేచ్ఛగా, నిర్భీతిగా పరిశోధనాత్మక కథనాలు వస్తున్నాయా..? వాస్తవాలు చెబితే నచ్చవన్నారు.

## సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

మొదటి పేజీ తరువాయి

తిరుమల: తిరుమలలో ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో పరవశింప చేయనున్నాయి. సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు నవాహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 14వ తేదీ సాయంత్రం అంకురార్పణతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు ఉంటాయి.

**వాహన సేవల వివరాలు..**

సెప్టెంబర్ 15న సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహనం.

16న ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహనం.

17న ఉదయం 8 గంటలకు సింహ వాహనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనం,

18న ఉదయం 8 గంటలకు కల్పవృక్ష వాహనం, రాత్రి 7 గంటలకు సర్వ భూపాల వాహనం,

19న ఉదయం 8 గంటలకు మోహినీ అవతారం, సాయంత్రం 6:30 నుంచి రాత్రి 11:30 గంటల వరకు గరుడ వాహనం

20న ఉదయం 8 గంటలకు హనుమంత వాహనం, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ రథం, రాత్రి 7 గంటలకు గజ వాహనం.

21న ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనం,22న ఉదయం 7 గంటలకు రథోత్సవం, రాత్రి 7 గంటలకు అశ్వ వాహనం,23న ఉదయం 6 నుంచి 9 వరకు చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం.

జనసముద్రం

ఆదివారం ఆగస్ట్ 02, 2026

# భారీ పెట్టుబడి మోసం కేసును ఛేదించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు

●ప్రధాన నిందితుడి అరెస్టు
నేరార్జిత ఆస్తులుగా గుర్తించిన 35 వాహనాలు స్వాధీనం

**జనసముద్రం న్యూస్ ఆగస్టు:01 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**

ఉబ్బునపల్లి ప్రసాద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెం.134/2026 కేసులో ప్రధాన నిందితుడు బేతంపూడి భరత్ కుమార్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 35 వాహనాలు ఇతర చరాస్తులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వివరాలను వెల్లడించడం జరిగింది

భార్వాటీ శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా నిందితుడు తాను భద్రాచలం ఐటీసీ పేపర్ బోర్డ్స్‌లో లేబర్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నానని తనతో భాగస్వామిగా ఉంటే కాంట్రాక్ట్ పనులు ఇప్పించి అధిక లాభాలు అందిస్తానని నమ్మబలికి పలువురు బాధితుల నుంచి సుమారు రూ.52 కోట్ల మేర పెట్టుబడుల పేరుతో మోసపూరితంగా డబ్బులు సేకరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది బాధితుల విశ్వాసాన్ని పొందేందుకు నకిలీ భాగస్వామ్య ఒప్పందాలు తప్పుడు



పత్రాలు రూపొందించి లాభాల్లో 4 శాతం వాటా ఇస్తామని హామీలు ఇచ్చి మోసానికి పాల్పడినట్లు విచారణలో తేలిందని తెలిపారు అలాగే బీకే నాయుడు అండ్ కో రాజేశ్వరి ట్రావెల్స్ పేర్లతో సంస్థలను నిర్వహిస్తూ ఈ మోసపూరిత కార్యకలాపాలు సాగించినట్లు గుర్తించినట్లు వెల్లడించారు సాంకేతిక ఆధారాలు ఆర్థిక లావాదేవీల విశ్లేషణ ఆధారంగా నిందితుడిని కేరళ రాష్ట్రంలోని పాలా ప్రాంతంలో అరెస్టు చేసి ట్రాన్సిట్ వారెంట్‌పై జిల్లాకు తీసుకువచ్చి పోలీసు కస్టడీలో విచారించినట్లు తెలిపారు విచారణలో భాగంగా నేరార్జిత ఆస్తులుగా భావిస్తున్న 6 బస్సులు ఒక వాటర్ ట్యాంకర్ లారీ 3 ట్రాక్టర్లు 2 వ్యవసాయ పరికరాలు 7 కార్లు 14 ద్విచక్ర వాహనాలు 2 ట్రైలర్లు కలిపి మొత్తం 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు

అదేవిధంగా బాధితుల నుంచి మోసపూరితంగా సేకరించిన డబ్బుతో భద్రాచలంలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఒక మూడు అంతస్తుల భవనం ఒక ప్లాట్ కొనుగోలు చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు.

ఈ కేసులో ఆర్థిక లావాదేవీలు బ్యాంకు ఖాతాలు సంబంధిత పత్రాల పరిశీలన కొనసాగుతోందని తెలిపారు మరిన్ని బాధితులను గుర్తించడం నేరార్జిత ఆస్తులను గుర్తించి స్వాధీనం చేసుకోవడం పూర్తి మనీ ట్రైల్‌ను వెలికితీసే దిశగా దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

అధిక లాభాలు వస్తాయని, తక్కువ సమయంలో పెట్టుబడికి రెట్టింపు లేదా భారీ రాబడులు వస్తాయని చెప్పే వ్యక్తులు లేదా సంస్థలను గుడ్డిగా నమ్మి డబ్బులు పెట్టవద్దని ప్రజలకు సూచించారు ఆకర్షణీయమైన హామీలు నకిలీ పత్రాలు, తప్పుడు ఒప్పందాలతో మోసగాళ్లు ప్రజలను మభ్యపెడుతున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు అనుమానాస్పద పెట్టుబడి పథకాలపై సమాచారం తెలిసినా లేదా మోసానికి గురైనా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల అప్రమత్తతతోనే ఇటువంటి ఆర్థిక నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు.

ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన లక్ష్మీదేవిపల్లి పోలీసు సిబ్బందిని జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు

# డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి విశేష స్పందన

-- ప్రజల సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం తక్షణ చర్యలు

**జనసముద్రం న్యూస్, కోహెడ ఆగస్టు 1:(కోహెడ ప్రసాద్ రావు)**




సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశంతో శనివారం నిర్వహించిన "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దాదాపు 80కి పైగా ఫోన్ కాల్స్‌కు స్వయంగా స్పందించారు. ప్రజలు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి, సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, భూ సమస్యలు, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పెండింగ్ అభివృద్ధి పనుల పూర్తి, తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్ తదితర ప్రజా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ట్రైబల్ పాఠశాలలో సీట్ కావాలని బాలిక మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరడంతో ఆయన స్పందించి, సీటు ఇప్పిస్తానని ప్రకటించారు. కోహెడ కుచెందిన సామాజిక కార్యకర్త డా.వేల్పుల శంకర్ కోహెడలోని హైస్కూల్ సమీపంలో గల సిమెంట్ రోడ్డు నునుపుగా ఉండటం వల్ల వర్షాలు పడిన సమయంలో వాహనాలు పట్టుతప్పి పడిపోతూ ప్రమాదాలకు గురవుతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తెచ్చారు. ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేలా చూస్తారని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే కోహెడలోని 1227 సర్వే నంబరు లోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతుందని మంత్రి దృష్టికి తేవడంతో రెవెన్యూ అధికారుల ద్వారా సర్వే చేయించి ప్రభుత్వ భూమిని కాపాడుతామని వెల్లడించారు. పలువురు ఫోన్ ద్వారా చెప్పిన సమస్యలను మంత్రి సావధానంగా విని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఆధ్వర్యంలో "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమం ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి చేశాం. ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన వేదికగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఓ ప్రైవేట్ ఛానల్ నిర్వహించడం పట్ల ఆయన అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించడం తన బాధ్యత అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి సమస్యను బాధ్యతాయుతంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# కొండమల్లేపల్లి 'ఎస్‌పిఆర్' పాఠశాలను వెంటనే సీజ్ చేయాలి:కేతవాత్ బాబురామ్ నాయక్

●అక్రమ అనుమతులు ఇచ్చిన నాటి జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి, మోసపూరిత యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి
●మూసివేయకపోతే కలెక్టరేట్, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాల ముట్టడికి వెనుకాడం
●పాఠశాలను మూసివేసే వరకు ఆందోళనలు ఆపేది లేదు.. రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ జాతీయ అధ్యక్షుడుకేతవాత్ బాబురామ్ నాయక్ హెచ్చరిక

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 1.దేవరకొండ. జిల్లా. నల్గొండ**





కొండమల్లేపల్లిలో చట్టవిరుద్ధంగా, న్యాయస్థాన ఉత్తర్వులను ధిక్కరిస్తూ నడుపుతున్న ఎస్‌పిఆర్ ఉన్నత పాఠశాల" (సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా సంస్థల సొసైటీ) గుర్తింపును విద్యాశాఖ పాఠశాలల ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (హైదరాబాద్) పూర్తిగా రద్దు చేస్తూ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, అధికారులు సదరు పాఠశాలను మూసివేసి ముద్ర వేయకపోవడం (సీజ్ చేయకపోవడం) శోచనీయమని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకుడు ఁ జాతీయ అధ్యక్షుడు కేతవాత్ బాబురామ్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్తింపు రద్దయిన కొండమల్లేపల్లి పాఠశాలను జిల్లా యంత్రాంగం తక్షణమే మూసివేసి ముద్ర వేసే వరకు రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ తరఫున ప్రత్యక్ష పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండమల్లేపల్లిలోని వెంకటేశ్వర కళాశాల భవనంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఎస్‌పిఆర్ ఉన్నత పాఠశాల నడుపుతున్నారని 2024 జూన్ 07న తమ సొసైటీ తరఫున తాము జిల్లా పాలనాధికారి (కలెక్టర్) కి ఆధారాలతో ఫిర్యాదు చేశామని గుర్తుచేశారు. నాటి ఫిర్యాదుతో అధికారులు కొన్ని రోజులు పాఠశాల మూసివేసినప్పటికీ, నాటి నల్గొండ జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా ప్రైవేట్ యాజమాన్యంతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు.రంగా రెడ్డి జిల్లా వాణిజ్య న్యాయస్థానంలో సదరు సొసైటీ 'ఎస్‌పిఆర్' అనే పేరును ఉపయోగించకూడదని స్పష్టమైన నిరోధక ఉత్తర్వులు (ఇంజంక్షన్ ఆర్డర్) ఉన్నప్పటికీ, నాటి జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి ఆ న్యాయస్థాన స్టేను తొక్కిపెట్టి, విచారణ జరపకుండా దొంగచాటుగా మళ్లీ 10 సంవత్సరాల (2025-2035) తాత్కాలిక గుర్తింపు మంజూరు చేసి తీవ్ర అక్రమానికి పాల్పడ్డారని మండిపడ్డారు. దీనిపై తాము ఆధారాలతో విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మాన్య తెలంగాణ ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) ఉత్తర్వుల మేరకు పాఠశాలల ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (హైదరాబాద్) సమగ్ర విచారణ జరిపారన్నారు. విచారణలో సర్వేపల్లి రాధాకృష్ణ సొసైటీ అక్రమాలు, వ్యాపార చిహ్న (ట్రేడ్‌మార్క్) ఉల్లంఘన రుజువు కావడంతో ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జూలై 21, 2026 నాటి ఉత్తర్వుల ద్వారా కొండమల్లేపల్లి ఎస్‌పిఆర్ ఉన్నత పాఠశాల గుర్తింపును మరియు అనుమతులను రద్దు చేశారని తెలిపారు

అనుమతులు రద్దయినప్పటికీ సదరు యాజమాన్యం నామఫలకాలు (బోర్డులు) మార్చకుండా తల్లిదండ్రులను మోసం చేస్తూ అక్రమంగా తరగతులు నిర్వహిస్తుంటే విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ప్రధాన డిమాండ్లు ఁ పోరాట హెచ్చరికలు:తక్షణమే పాఠశాల మూసివేత: ప్రాంతీయ సంయుక్త సంచాలకుల రద్దు ఉత్తర్వుల ప్రకారం కొండమల్లేపల్లిలోని 'ఎస్‌పిఆర్ ఉన్నత పాఠశాల' భవనాన్ని జిల్లా పాలనాధికారి ఁ జిల్లా విద్యాశాఖాధికారి తక్షణమే మూసివేసి ముద్ర వేయాలి (సీజ్ చేయాలి). యాజమాన్యంపై నేరపూరిత కేసులు: న్యాయస్థాన ఉత్తర్వులు ఉల్లంఘించి, విద్యార్థులను మోసం చేస్తూ అక్రమంగా రుసుములు (ఫీజులు) వసూలు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా సంస్థల సొసైటీ యాజమాన్యంపై మోసం చేసినందుకు క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలి. నాటి జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి విచారణ: అక్రమంగా నడుస్తున్న పాఠశాల అని తెలిసినప్పటికీ, న్యాయస్థాన స్టేను దాచిపెట్టి దొంగచాటుగా అనుమతులు ఇచ్చిన నాటి జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి పై విజిలెన్స్ విచారణ జరిపించి శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.విద్యార్థులకు రక్షణ: సదరు పాఠశాలలో ఉన్న విద్యార్థులు నష్టపోకుండా వారిని వెంటనే సమీప ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన పాఠశాలల్లో విలీనం చేయాలి.అధికారులు తక్షణమే స్పందించి గుర్తింపు లేని కొండమల్లేపల్లి అక్రమ పాఠశాలను మూసివేయకపోతే, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలతో కలిసి జిల్లా పాలనాధికారి మరియు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాల ముట్టడికి వెనుకాడబోమని, పాఠశాలను మూసివేసి ముద్ర వేసే వరకు తమ రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ పోరాటాన్ని ఆపేది లేదు అని కేతవాత్ బాబురామ్ నాయక్ హెచ్చరించారు

# కోదండ రామాలయ శంకుస్థాపనకు ఎమ్మెల్యేకు ఆహ్వానం





**మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ ఆగస్టు 1**

శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ని ఈరోజు విష్ణుపురి ఎక్స్‌టెన్షన్ కాలనీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి మూడు ముఖ్య అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు.

మొదటగా, ఆగస్టు 3న నిర్వహించనున్న శ్రీ కోదండ రామాలయం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు.

అలాగే, విష్ణుపురి ఎక్స్‌టెన్షన్ కాలనీలో చాలా కాలంగా కొనసాగుతున్న డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా బాక్స్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం సమర్పించారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ కు లెటర్‌హెడ్‌పై సిఫార్సు లేఖ అందజేశారు, కాలనీ ప్రతినిధులు సంబంధిత అధికారికి ఆ లేఖను సమర్పించారు.

అదేవిధంగా, ఓల్డ్ నేరేడ్మెట్ స్మశానవాటిక అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఇచ్చిన సిఫార్సు లేఖను కూడా జోనల్ కమిషనర్‌కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో విష్ణుపురి కాలనీ అసోసియేషన్ సభ్యులు, శ్రీ కోదండ రామాలయం అధ్యక్షులు పప్పు శర్మ, కార్యదర్శి నాగరాజు, బి.టి. నాయక్, రామచంద్ర, బాబు నాయక్, రామారావు, శంకర్ రావు, ప్రసాద్ రావు, గిరిరాజ్, లింగమూర్తి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం స్మశానవాటిక అభివృద్ధి అంశానికి సంబంధించి టి. నరేందర్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, టి. పవన్ గౌడ్, ఎం. శ్రీకాంత్ గౌడ్, ని. విక్రనాథ్ గౌడ్, జహంగీర్ గౌడ్, జె. అభిషేక్ గౌడ్, జి. ప్రవీణ్ గౌడ్, ఎ. శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

**జన సముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు1:(కోహెడ ప్రసాదరావు)**



గౌరవెల్లి ప్రాజెక్టుతో పాటు పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులకు గతంలో మంజూరైన పర్యావరణ అనుమతులను కొనసాగిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో శనివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం తో సంప్రదింపులు జరుపుతూ, అభిషేక్ సింఘ్వీ లాంటి మంచి న్యాయవాదులను నియమించి సుప్రీంకోర్టు లో న్యాయపరంగా సమర్థవంతంగా పోరాడిన ఫలితంగానే ఈ తీర్పు వచ్చిందన్నారు. గౌరవెల్లి, పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు ఈ తీర్పు కొత్త ఊపునిస్తుందని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి అవసరాలు కూడా తీరనున్నాయని, రైతులు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇవి ఎంతో దోహదపడతాయని మంత్రి తెలిపారు.తెలంగాణ హక్కులను పరిరక్షించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చొరవ, ప్రభుత్వం చేసిన న్యాయపోరాటం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు.

# సమాచార హక్కు చట్టం అమలులో నిర్లక్ష్యం



డా,, కొర్ర. కిషన్ నాయక్
RTIAS రాష్ట్ర అధ్యక్షులు
ఫోన్ నెం 9885122005

●ప్రజా సమాచార అధికారికి రూ.10,000 జరిమానా విధించిన తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్

**రంగారెడ్డి జిల్లా న్యూస్ (ఆగస్టు 1)జనసముద్రం**



Telangana Information Commission

NOTICE

Appeal No. 10382/SIC-MP/2026 Date: 15-07-2026

BY ORDER

SECTION OFFICER

హైదరాబాద్: సమాచార హక్కు చట్టం--2005 ( ఆర్టీఐ --2005) అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రజా సమాచార అధికారిపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కఠిన చర్యలు తీసుకుంది. చట్టం నిర్దేశించిన గడువులోగా సమాచారాన్ని అందించకపోవడంతో సంబంధిత ప్రజా సమాచార అధికారి కి రూ.10,000 జరిమానా విధిస్తూ రాష్ట్ర సమాచార కమిషనర్ మొహిసిన్ పర్వీన్ ఆదేశాలు జారీ చేశారు.

వివరాల్లోకి వెళితే, నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని పోల్కంపల్లి సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహానికి సంబంధించిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం--2005 ప్రకారం దరఖాస్తు ద్వారా కోరినప్పటికీ, ప్రజా సమాచార అధికారి చట్టబద్ధమైన 30 రోజుల గడువులోగా సమాచారం ఇవ్వలేదు. సాంఘిక సంక్షేమ జిల్లా అధికారి కి మొదటి అప్పీల్ చేసిన సమాచారం రాలేదు . దీంతో సమాచార హక్కు చట్టం ప్రకారం ద్వితీయ అప్పీల్ దాఖలు చేయడంది.

ఈ మేరకు అప్పీల్ నెం. 10382/ఎసిఐ-ఎంపి/2026పై సోమవారం (27-07-2026) హైదరాబాద్‌లోని ఎ.జి.మార్కెట్ సమీపంలో ఉన్న సమాచార హక్కు భవన్, కోర్టు హాల్--2లో విచారణ నిర్వహించారు. ఈ విచారణకు అప్పీలుదారుగా రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ స్వయంగా హాజరై తమ వాదనలు వినిపించారు.

విచారణ సందర్భంగా ప్రజా సమాచార అధికారి నిర్లక్ష్య ధోరణిపై రాష్ట్ర సమాచార కమిషనర్ శ్రీమతి మొహిసిన్ పర్వీన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రజా సమాచార అధికారి ప్రజలకు సకాలంలో సమాచారాన్ని అందించడం చట్టబద్ధమైన బాధ్యత అని, ఆ బాధ్యతను విస్మరించడం చట్ట ఉల్లంఘనతో సమానమని ఆమె స్పష్టం చేశారు.

ప్రజా సమాచార అధికారి ఎటువంటి సమంజస కారణం లేకుండా సమాచారాన్ని అందించకపోవడం వల్ల దరఖాస్తుదారుడి హక్కులు భంగం కలిగిందని కమిషన్ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో సంబంధిత ప్రజా సమాచార అధికారిపై రూ.10,000/- జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

అంతేకాకుండా, విధించిన జరిమానా మొత్తాన్ని వారం రోజుల్లోగా చెల్లించాలని, అలాగే అప్పీలుదారు కోరిన పూర్తి సమాచారాన్ని ఎలాంటి మినహాయింపులు లేకుండా, ఆలస్యం చేయకుండా అందజేయాలని సంబంధిత అధికారిని కమిషన్ ఆదేశించింది.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ప్రజలకు పారదర్శక పాలనను అందించే అత్యంత శక్తివంతమైన చట్టమని పేర్కొన్నారు. సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా నిలిపివేసే లేదా ఆలస్యం చేసే అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి నిర్ణయాలు ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనాన్ని పెంచడంతో పాటు, సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలుకు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రజలు తమకు అవసరమైన సమాచారాన్ని చట్టబద్ధంగా పొందే హక్కును నిర్లక్ష్యం చేసే అధికారులపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కఠిన వైఖరిని అవలంబిస్తోందని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసింది. సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో ఈ నిర్ణయం పారదర్శకతను నిలుస్తుందని న్యాయ నిపుణులు, సమాచార హక్కు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# విద్యార్థులకు ఉచిత బస్సు పాసుల అందజేత,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 1:**



శ్రీ సూర్యనారాయణ సేవ సమితి ఆధ్వర్యంలో శ్రీ సూర్యనారాయణ సేవ సమితి వ్యవస్థాపకుడు కూర్మ చలం మనోజ్ కుమార్, దూర ప్రాంతాల నుండి మంచిర్యాలకు విద్య అభ్యసించడానికి వస్తున్న పదిమంది పాఠశాల విద్యార్థులకు తన సొంత డబ్బులతో బస్సు పాసులను అందజేశారు, ఈ సందర్భంగా శ్రీ సూర్యనారాయణ సేవా సమితి అధ్యక్షుడు మనోజ్ కుమార్ మాట్లాడుతూ, మా యొక్క శ్రీ సూర్య నారాయణ సేవాసమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు, ఉచిత బస్సు పాసులు, అలాగే పేద విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లిస్తున్నట్లు, సేవా కార్యక్రమాలను నిరంతరం

# బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి,

**•జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 1, 2026:**





బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, అదనపు సీనియర్ సివిల్ జడ్జి– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రామ్ మోహన్ రెడ్డి, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కె. నిరోషా, స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ (ఎక్సైజ్) బి. కృష్ణ తేజ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య లతో కలిసి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ, పోక్సో చట్టంపై ఏర్పాటు చేసిన ఒక్కరోజు అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో బాలల హక్కుల పరిరక్షణ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో విపరీతమైన పోకడలతో చిన్న వయసులోనే దారి తప్పుతున్నారని, సోషల్ మీడియా ప్రభావం సమాజంపై పడి పిల్లలలో సైతం చెడు ప్రవర్తన కలుగుతుందని తెలిపారు. పిల్లలకు వారి హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాలని, చెడు వ్యసనాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించాలని, సమాజం పట్ల బాధ్యతలను తెలియజేయాలని అన్నారు. సమ సమాజ స్థాపనలో గురువుల పాత్ర అనిర్వచనీయమైనదని, పిల్లలు, కళాశాల యువత మద్యపానం, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉపాధ్యాయులు, అధ్యాపకులు బాధ్యతగా వారిని సన్మార్గంలో నడిచే విధంగా తీర్చిదిద్దాలని తెలిపారు. పిల్లల హక్కుల పరిరక్షణ కోసం స్పెషల్ జువైనల్ పోలీస్ యూనిట్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ చిన్నతనంలోనే మంచి అలవాట్లు పిల్లలకు నేర్పించాలని, గుడ్ టచ్ – బాడ్ టచ్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లలకు వారి హక్కుల గురించి వివరించడం జరుగుతుందని, జె జె, పోక్సో చట్టాలపై పిల్లలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామని, బాల కార్మికులను రక్షించి వారికి నిర్బంధ విద్య అందిస్తున్నామని తెలిపారు. లైంగిక వేధింపులు, దాడులకు గురైన బాధితులను గుర్తించడం, బాధితులకు చట్టాలపై అవగాహన కల్పించడం, బాలలపై దాడులకు పాల్పడిన వారిని గుర్తించి కేసులు నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు.

డి.సి.పి. ఏ. భాస్కర్, మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మించబడుతుందని, బాలల హక్కులను రక్షించడం బాధ్యతగా తీసుకోవాలని, బాలలను సన్మార్గంలో నడిపించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. షీ టీమ్స్ ఆధ్వర్యంలో బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని, సోషల్ మీడియాలో వచ్చే అసాంఘిక అంశాలను నిరోధించి పిల్లలు చూడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు,బాలల హక్కుల పరిరక్షణ సమితి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి -- మండల సమీక్షా సమావేశంలో అధికారుల సూచన

**ఎల్కతుర్తి, ఆగస్టు 1(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో శనివారం ఎంపీడీఓ అధ్యక్షతన మండల సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముఖ్య అతిథులుగా జెడ్పీసీఓ శేషాద్రి, సబ్ కలెక్టర్ ఆదిరెడ్డి హాజరై ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ వ్యవసాయ అధికారి (ఏవో) రాజ్‌కుమార్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం కారణంగా వ్యవసాయం, ఉద్యానవనం, విద్యుత్ తదితర రంగాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. రైతులు పూర్తిగా వర్షాధార పంటలపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు మాట్లాడుతూ, పలు గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే గ్రామ పంచాయతీల పరిధిలోని వీధి దీపాలు, మంచినీటి మోటార్లకు సంబంధించిన విద్యుత్ బిల్లులను ప్రభుత్వం మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు.మండల సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు నీళ్లు సింగభూపాలెం చెరువుకు అనుసంధానం చేయాలి సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**జనసముద్రం న్యూస్ ఆగస్టు:01 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**



ఉబ్బనపల్లి ప్రసాద్ సుజాతనగర్ ముఖ్య కార్యకర్తల సమావేశం చింతలపూడి సత్యం భవన్ లో కామ్రేడ్ గండమాల భాస్కర్ రావు అధ్యక్షతన సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా కి ముగ్గురు మంత్రులు ఉన్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు వచ్చేవరకు పోరాటం చేస్తాం అంటూ సిపిఎం పార్టీ అనేక పోరాటాల ఫలితంగా నాడు తమ్మినేని వీరభద్రం 2003 లో మహాప్రస్థానం పేరిట దుమ్ముగూడెం ప్రాజెక్టు నీళ్లు జిల్లాలో అన్ని చెరువులకు అనుసంధానం చేస్తూ జిల్లా లో జల కళ్ళతో సస్యశ్యామలంగా కావాలి అనే ఉద్దేశంతో జరిగినటువంటి పాదయాత్ర ఫలితంగా పాలక ప్రభుత్వాలు దుమ్ముగూడెం ప్రాజెక్టు పేరు మీద కొంత పని ప్రారంభించి దాని తర్వాత పాలకులు పేర్లు మార్చి సీతమ్మ సీతారామ ప్రాజెక్టుగా నామకరణం చేశారని ఈ తరుణంలో ఈ ప్రాజెక్టు పేరు మీద జిల్లాలో కొన్ని వేల ఎకరాలకు నీరు అందించే విధంగా ఈ ప్రాజెక్టు మొదటి డిజైన్ చేశారని దాని తర్వాత జిల్లాలో ఏ ఒక్క ఎకరానికి నీరు ఇవ్వకుండా చెరువులు కుంటలు నింపకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అన్యాయం చేస్తూ సీతారామ ప్రాజెక్టు నీళ్లు వైరా మధిర సత్తుపల్లి కి నీళ్లు తీసుకెళ్తున్నారని ఇది చాలా అన్యాయమని ఆయన అన్నారు ముగ్గురు మంత్రులు బట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పక్ష పాత ధోరణిని అవలంబిస్తున్నారని ఈ సంవత్సరం వర్షాలు సరిగా పడక చెరువులు కుంటలు నిండలేదని తక్షణమే సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని చెరువులకు అనుసంధానం చేయాలని సుజాతనగర్ మండలంలో ఉన్నటువంటి సింగభూపాలెం ప్రాజెక్టుకు తక్షణమే సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఇచ్చి ఈ ప్రాంత రైతాంగని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జిల్లా కమిటీ కున్సోత్ ధర్మా సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు గూని నాగాచందర్ మండల కమిటీ సభ్యులు భూక్య శంకర్ జ్యోతిరావు ఉడుగుల శ్రీకాంత్ వీర్ల మల్లేష్ చిమట వెంకటేష్ సోలం నాగరత్నమ్మ జబ్బ సావిత్రి సిరిగిరి మురళి బాలు భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు

# మైత్రి మహిమ స్నేహితుల దినోత్సవ ప్రత్యేకం

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 01, భద్రాచలం :**



మానవ జీవితంలో అత్యంత విలువైన బంధాలలో స్నేహం ఒకటి. రక్తసంబంధం లేకపోయినా హృదయాలను కలిపే పవిత్రమైన అనుబంధమే స్నేహం. ప్రేమ నమ్మకం పరస్పర గౌరవం ఆప్యాయత త్యాగం అనే విలువలు పై స్నేహం నిర్మితమవుతుంది. తల్లిదండ్రుల ప్రేమానురాగాలను తోబుట్టువుల ఆత్మీయతను గురువుల మార్గదర్శనాన్ని స్నేహం అందిస్తుంది. బాల్యం నుంచి లోకాజ్ఞానం తెలిసాక ఎందరో తారసపడతారు. జీవితంలో వారిలో ఒకరిద్దరూ మనసుకు దగ్గరవుతారు. చిన్ననాటి స్నేహం చిరకాలం నిలుస్తుందట. కాకి ఇంగ్లీష్ స్నేహం కలకాలం ఉంటుందట. ఎలాంటి అమరికలు లేని అతీతమైన బంధుత్వం స్నేహం

స్నేహం యొక్క స్వరూపం:

స్నేహం స్వార్ధరహితమైన బంధం. ఇందులో కులం మతం వర్ణం వర్గం భాష ధనం హోదా వంటి భేదాలకు స్థానం ఉండదు. పరస్పర అవగాహన విశ్వాసం సహకారం నిజాయితీ వంటి గుణాలే స్నేహాన్ని బలపరుస్తాయి. నిజమైన స్నేహితుడు మన విజయాన్ని చూసి సంతోషిస్తాడు. అపజయం ఎదురైనప్పుడు ధైర్యం చెప్పి ముందుకు నడిపిస్తాడు. కష్టకాలంలోనైనా సంపదలు కోల్పోయినప్పుడైనా ఆపద సమయాల్లోనైనా ఆదుకునే గుణమున్నవాడే నిజమైన స్నేహితులు

స్నేహం నేర్పే విలువలు:

స్నేహం మనకు జీవన విలువలను నేర్పుతుంది అవి:

నిజాయితీ

క్రమశిక్షణ

సహనం

క్షమాగుణం

పరస్పర గౌరవం

స్నేహభావం

త్యాగం

బాధ్యత

ఈ విలువలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయి

స్నేహం యొక్క ప్రాముఖ్యత:

స్నేహం మన జీవితానికి ఆనందాన్ని ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుంది. నిజమైన స్నేహితుడు మన లోపాలను సరిదిద్దుతూ మంచి మార్గంలో నడిపిస్తాడు. విజయంలో అభినందిస్తూ అపజయంలో ఓదార్పునిస్తూ జీవిత ప్రయాణాల్లో తోడుంటాడు.

నిజమైన స్నేహితుని లక్షణాలు:

నిజమైన స్నేహితుడు నిజాయితీగా ఉంటాడు స్వార్థం లేకుండా సహాయం చేస్తాడు కష్టకాలంలో వెన్నంటే నడుస్తాడు మంచి సలహాలు ఇస్తూ తప్పు చేస్తే ధైర్యంగా హెచ్చరిస్తాడు.

ఉత్తమ మైత్రి :

మన పక్కన చేరి మనల్ని పొగుడుతూ ఉండే వారంతా మన స్నేహితులు కారు మనకు కష్టాలు ఎదురైనప్పుడు మనల్ని విడిచి పెట్టకుండా మనతో ఉన్నవాడే నిజమైన మిత్రుడు అని తెలుసుకోవాలి. స్నేహాలు అన్ని ఒకేలా ఉండవు చెడ్డవారి స్నేహం ఉదయపు నీడ లాంటిది అని అంటారు. అది ముందు అధికంగా ఉండి క్రమంగా తగ్గుతూ పోతుంది.

# రక్తదానం పేరుతో సైబర్ మోసాలు.. అప్రమత్తంగా ఉండాలి: కోట సునీల్.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



సేవ్ లైఫ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ కోట సునీల్.

రక్తదానం పేరుతో అమాయకులను మోసం చేస్తున్న కేటుగాళ్ల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని 'సేవ్ లైఫ్ బ్లడ్ ఆర్గనైజేషన్' ఫౌండర్ కోట సునీల్ హెచ్చరించారు. రక్తం అత్యవసరమైన వారిని సామాజిక మాధ్యమాల సోషల్ మీడియా ద్వారా లక్ష్యంగా చేసుకుంటూ కొందరు మోసాలకు పాల్పడుతున్నట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.సోషల్ మీడియా వేదికగా రక్తం కావాలని పోస్టులు పెట్టేవారిని ఈ కేటుగాళ్లు సంప్రదిస్తున్నారని కోట సునీల్ వివరించారు. తాము స్వచ్ఛంద రక్తదాతలమని నమ్మబలికి, ఆ తర్వాత తమకు ప్రయాణ ఖర్చులు ట్రావెల్ ఎక్స్‌పెన్స్ కావాలంటూ ముందుగానే ఆన్‌లైన్ ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. డబ్బులు జమ అయిన వెంటనే ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి మోసానికి పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.నిజమైన స్వచ్ఛంద రక్తదాతలు ఎన్నడూ ఎవరి వద్ద నుంచి ఎలాంటి డబ్బులు ఆశించరని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఆసరా చేసుకుని డబ్బులు వసూలు చేసే ఇటువంటి మోసగాళ్ల పట్ల ప్రజలు, రోగుల బంధువులు తీవ్ర అప్రమత్తంగా ఉండాలని కోట సునీల్ విజ్ఞప్తి చేశారు. సైబర్ మోసాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# రాష్ట్ర మంత్రిని మర్యాదపూర్వకముగా కలిసి మొక్క అందజేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 1, 2026:**



ఉత్తంకుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకముగా కలిసి మొక్కను అందజేశారు.

భారీ వర్షాల నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి చేరుతున్న నీటిమట్టం, ప్రాజెక్టు సామర్థ్యం అంశాలను పరిశీలించేందుకు శనివారం రాష్ట్ర నీటిపారుదల, ఆహార – పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి మంచిర్యాల జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, అధికారులతో కలిసి రాష్ట్ర మంత్రి

# కూటమి సంక్షేమ ఫలాలపై ద్వారకాతిరుమలలో ఇంటింటి ప్రచారం...

**•లంకా సత్యనారాయణ పాల్గొని పథకాలను వివరించారు.**

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**





ఇంటింటి ప్రచారంలో ప్రజలతో మాట్లాడుతున్న లంకా సత్యనారాయణ వెంట టిడిపి నాయకులు.

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ, గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు శనివారం ద్వారకాతిరుమల గ్రామంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల టీడీపీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్‌కుమార్, గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరు సహృదయ, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మండల పార్టీ యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాశ్ , మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు ,మహంకాళి గంగాధరావు గ్రామ పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు, ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్లరావు, ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు, క్లస్టర్ ఇన్‌చార్జి గోరంట్ల చంద్రం, బూత్ ఇన్‌చార్జి బోండాడ స్వామి, సీనియర్ నాయకులు ,పెద్దిరెడ్డి సత్యనారాయణ, కొప్పిశెట్టి సత్యనారాయణ,వీసం నాగబాబు, గుడిమెట్ల గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ప్రతి ఒక్కరూ పౌర హక్కుల,చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి :డాక్టర్ కుక్కమూడి ప్రసాద్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల మండలం, ఆగష్టు 1;**



సమాజంలో ప్రతి ఒక్కరూ పౌరహక్కులపై చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు.శుక్రవారం సాయంత్రం మాచర్ల మండలం కొప్పునూరు గ్రామం దళితవాడలో చర్చి వద్ద మాచర్ల తహశీల్దార్ బి.కిరణ్ కుమార్ ఆదేశాల మేరకుఆర్.ఐ అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలోని అంటరానితనాన్ని కులవ్యవక్షను నిర్మూలించడానికి మరియు పౌర హక్కులపై అవగాహన కల్పించడానికి ప్రతినెల చివర రోజున దళితవాడల్లో ప్రభుత్వం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించటం జరుగుతుందని, అంటరానితనం నేరమని,రెండు గ్లాసుల పద్ధతి ఉండకూడదని, చట్టం దృష్టిలో అందరూ సమానమేననిప్రతి ఒక్కరూ పౌర హక్కుల పై అవగాహన పెంపొందించుకొని సమాజంలో గౌరవంగా, ఆత్మగౌరవంతో బ్రతకాలని అన్నారు రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులపై, చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు.విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని తల్లిదండ్రులు తమ పిల్లలను చక్కగా చదివించాలని మాచర్ల ఆర్ఐ అనిల్ కుమార్ తెలియజేశారు. దళిత బహుజన బీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి,శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు,భవన నిర్మాణ సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షులు యరసాని జక్రయ్యలు మాట్లాడుతూ దళిత వాడల్లో పౌరహక్కుల దినోత్సవం ఏర్పాటు చేసి అవగాహన కల్పించటం సంతోషంగా ఉందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలనిఎస్సీ ఎస్టీలకు సంబంధించిన సమస్యలు ఉంటే ఇలాంటి కార్యక్రమాల్లో అధికారులు దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవచ్చని, ఇది మంచి శుభ పరిణామమని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన స్వేచ్ఛ సమానత్వం సామాజిక న్యాయం మానవ గౌరవాన్ని ప్రతి ఒక్కరు అందిపిచ్చుకోవాలని వారు అన్నారు. అనంతరం కాలనీ ప్రజలు పారిశుద్ధ్యం సక్రమంగా లేదని, సిసి రోడ్లు కావాలని స్కూలుకు సంబంధించిన ప్రహరీ గోడ ఏర్పాటు చేయించాలని పలు సమస్యలను ఆర్ఐ గారి దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించి ఈ సమస్యలన్నీ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్తానని తెలియజేశారుకార్యక్రమంలో గ్రామ విఆర్ఓ నంద వీఆర్ఏ, గ్రామ పెద్దలు, దళిత కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ఎక్కే ప్రయాణికులే టార్గెట్.. ముగ్గురు జేబుదొంగలు అరెస్ట్

**•నాగోల్ బస్‌స్టాండ్‌లో సెల్‌ఫోన్లు అపహరణ -- ఇద్దరు బాధితుల ఫోన్లు స్వాధీనం**

**జనసముద్రం హైదరాబాద్:**



బస్సు ఎక్కే ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని సెల్‌ఫోన్లు అపహరిస్తున్న ముగ్గురు అలవాటు నేరస్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఒక ఐఫోన్, ఒక మోటరోలా సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని న్యాయస్థానంలో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

పోలీసుల వివరాల ప్రకారం.. జూలై 31న నాగోల్ చౌరస్తాలోని బస్‌స్టాండ్‌లో బస్సు కోసం వేచి ఉన్న నారాయణ రాజ్‌కుమార్, వెంకటాచారి బస్సు ఎక్కుతున్న సమయంలో కావడి శివ (22) వారిని మాటల్లో పెట్టి దృష్టి మరల్చాడు. ఇదే అవకాశాన్ని వినియోగించుకున్న మేకల జగపతి బాబు అలియాస్ జగపతి, బోయ అలియాస్ గారడీ మంజునాథ్ అలియాస్ మంజు బాధితుల జేబుల్లోని రెండు సెల్‌ఫోన్లను చాకచక్యంగా అపహరించి పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన నాగోల్ పోలీసులు దర్యాప్తు చేపట్టి, ఆగస్టు 1న నాగోల్ చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి దొంగిలించిన రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడు మేకల జగపతి బాబుపై వివిధ పోలీస్‌స్టేషన్లలో 7 సెల్‌ఫోన్ చోరీ కేసులు, బోయ అలియాస్ గారడీ మంజునాథ్‌పై 4 చోరీ కేసులు నమోదైనట్లు వెల్లడైంది. నిందితులను కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు నాగోల్ పోలీసులు తెలిపారు.

# అంతటి నవ్య, అంతటి నవీన్ కళ్యాణ్, అక్కా తమ్ముడు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక అన్నదానం



●అంతటి చలపతి, అంతటి సుభాషిని,దంపతుల కుమార్తె మరియు కుమారుడు, పుట్టినరోజులు సందర్భంగా అద్భుత అన్నదానం

రైల్వే కోడూరు జలసముద్రం న్యూస్



ఆగస్టు01,

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్క వారి పల్లి గ్రామపంచాయతీ నివాసులు ముక్కా వారి పల్లె మొదట వీధి చివర నివాసులు అంతటి చలపతి, అంతటి సుభాషిని దంపతుల ముద్దుల కుమార్తె అంతటి నవ్య ద్వితీయ కుమారుడు అంతటి నవీన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం కాశీ నగరం అప్పారావు సర్కిల్ పాపిరెడ్డి పల్లె సమీపంలోని పెద్ద ఊరంపాడు గ్రామపంచాయతీ ఓబులవారిపల్లి మండలంలో గల జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు 01-08-2026 మధ్యాహ్నం ప్రత్యేకమైన అద్భుత అన్నదాన కార్యక్రమం జరిపించారు అన్నదాతలు అంతటి చలపతి, అంతటి సుభాషిని దంపతులు పుట్టినరోజు సందర్భంగా అన్నదానం జరిపించిన అంతటి వారి కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అంతటి నవ్య వారికి ప్రత్యేక పుట్టిన రోజు శుభాకాంక్షలు అంతటి నవీన్ కళ్యాణ్ వారికి ప్రత్యేకమైన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు..

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ

●మార్కెట్ యాడ్ చైర్మన్ షఫీ నాయక్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 1**

లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు పింఛన్లు పంపిణీ జరుగుతోందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రూ.3000/- ఉన్న పింఛనును రూ.4000/-లకు పెంచారని చెప్పారు. ప్రతి ఇంటికీ తరగని పేదలకు వృద్ధులకు వికలాంగులకు వారి ఇంటి వద్దకే పింఛను పంపిణీ చేస్తున్నామనితెలిపారు.ప్రధానమంత్రి. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టడం వల్ల ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర రాజధాని అమరావతిని శరవేగంగా పనులు పూర్తి చేస్తున్నారని, అలాగే రాష్ట్రానికి జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్రంలో అనేక కంపెనీలు ప్రాజెక్టులు వస్తున్నాయని, ప్రజా ప్రభుత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజాధారణ సంపాదిస్తుందని పేర్కొన్నారు. ?

# మంత్రి ఆనం సారథ్యంలో మర్రిపాడులో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల జాతర

**నెల్లూరు, ఆగస్టు 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రతి నెల మాదిరిగానే ఆగస్టు 1న కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తూ సంక్షేమానికి పెద్దపీట... మర్రిపాడులో లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. పింఛన్ల పంపిణీ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులతో ఆప్యాయంగా ముఖాముఖి అయిన మంత్రి ఆనం... ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే పింఛన్ అందుతుండటంపై హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు. పింఛన్ల పంపిణీ అనంతరం మర్రిపాడులో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలతో పాటు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయాలను ప్రజలకు వివరించిన మంత్రి ఆనం



రామనారాయణరెడ్డి.మర్రిపాడు బీసీ కాలనీలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో ఆప్యాయంగా మమేకమైన మంత్రి ఆనం. ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన, సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు. మర్రిపాడు ఎస్సీ కాలనీలో రూ.61.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 64 సోలార్ ప్యానెల్ యూనిట్లను ప్రారంభించిన మంత్రి. రూ.55 లక్షల వ్యయంతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి. రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను



ప్రజలకు అంకితం చేసిన మంత్రి. రూ.2.54 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా పాఠశాల, జూనియర్ కళాశాల భవనం, ఆధునిక ల్యాబ్‌లను ప్రారంభించిన మంత్రి.మొత్తం రూ.3.95 కోట్ల (రూ.395.30 లక్షలు) విలువైన అభివృద్ధి పనులను మర్రిపాడు ప్రజలకు అంకితం చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.

# వారాసిగూడలో గంగపుత్ర జేఏసీ ఆధ్వర్యంలో నేడే బోనాలు

**జన సముద్రం హైదరాబాద్:**



వారాసిగూడ గంగపుత్ర జేఏసీ ఆధ్వర్యంలో నేడు బోనాలను ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. సుమారు 40 సంవత్సరాల క్రితం గంగపుత్ర సభ్యులందరూ కలిసి ఏ విధంగానైతే ఈ పండుగను జరుపుకున్నారో మళ్లీ ఆ సాంప్రదాయాన్ని పునరుద్ధరించే అవకాశం కలగడంపై సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో బోనాలతో మహిళలు అందరూ కలిసి ఉత్సాహంగా పాల్గొననున్నారు. గంగపుత్ర సంఘాలు, సొసైటీలు మహిళా సంఘాలన్నీ ఏకమై ఈ పండుగను నిర్వహించనున్నారు. వారసిగూడ భూలక్ష్మి దేవాలయం నుంచి చిలకలగూడ కట్ట మైసమ్మ గుడి వరకు దాదాపు 100 బోనాలతో ర్యాలీగా వెళ్లనున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు కొనసాగుతుంది. గంగపుత్రులందరూ పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

అమ్మవారికి సమర్పించే బోనాలకు సంబంధించిన బిందెలు, పూజా సామగ్రిని వారాసిగూడ గంగపుత్ర జేఏసీ తరఫునే ఉచితంగా సమకూర్చనున్నట్లు వారు వెల్లడించారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయం

## " ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ "

**నెల్లూరు, ఆగస్టు 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

పేదవారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలి,

ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా బలపడాలన్నదే మన కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన ఆశయం అని ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ అన్నారు. శనివారం ఎమ్మెల్యే దొరవారి సత్రం మండల పరిధిలోని తుంగమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన" రెండేళ్ల పరిపాలన - సంక్షేమం అభివృద్ధి" అను కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ గ్రామంలో గడప గడపకు వెళ్లి రెండేళ్ల పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి- సంక్షేమం పథకాలను తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేస్తూ, కుటుంబ సభ్యులను పలుకరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి కుటుంబంలో ఆమెకు ఘన



స్వాగతం పలికారు. పలు గృహాల్లో హారతి ఇస్తూ, తెలుగుదేశం జై, చంద్రబాబు జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల కాల పరిమితిలోపు గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులు పూర్తిచేసి, ప్రతి కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతుందని వివరించారు. మీ గ్రామంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు ఆమె చేతుల మీదుగా అందించారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు ఇచ్చిన పెంచిన పెన్షన్4 వేల రూపాయలు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా వితంతువులకు, వికలాంగులకు, డయాలసిస్ రోగులకు నెలలో మొదటి రోజునే పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. అటు ఆర్థికపరమైన చిన్నపాటి సమస్యలు, అనారోగ్యానికి మందులు కొనుగోలు వంటి వాటికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దోహదపడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్చార్జ్ నెలవల.సుబ్రహ్మణ్యం, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, కార్యదర్శి మనోహర్ రెడ్డి, యువజన నాయకుడు సంచి విజయ్, మైనారిటీ సెల్ షబ్బీర్, పలు పంచాయతీల పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సర వేగంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

●సచివాలయ సెక్రెటరీ, సిబ్బందిని అభినందించిన ఎంపీడీవో త్రిసూలపాణి

**మొగల్తూరు ఆగస్టు 1 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండలంలో శనివారం 17 గ్రామ పంచాయతీల పరిధి లో గల 20 గ్రామ సచివాలయాల ద్వారా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం 92 శాతం పూర్తి అయినట్లు మొగల్తూరు మండల ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి అన్నారు. మొగల్తూరు మండలం కొత్తట గ్రామంలో ఆయన ఎన్టీఆర్



సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగల్తూరు మండలంలో సచివాలయం సచివాలయం సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా సామాజిక పింఛన్లు పంపిణీ నిర్వహించినట్లు తెలిపారు. 92% పింఛన్ల పంపిణీ పూర్తి చేసామని మిగిలిన 8% పింఛన్లు పంపిణీ సోమ మంగళ వారాలలో సిబ్బంది సహకారంతో పూర్తి చేయునున్నట్లు ఆయన తెలిపారు. మొగల్తూరు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి, వెంట కొత్తోట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గట్టం శ్రీనివాస్, శ్రీ కోదండ రామాలయం ట్రస్ట్ చైర్మన్ సత్తినేని వెంకట శ్రీనివాస్ తాతాజీ, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు, రేవు కృష్ణ,తెలుగుదేశం పార్టీ నాయకులు పడవల వెంకట నరసింహారావు, కొత్త గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి అంబటి శ్రీకళ మరియు పంచాయతీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భీమారం పోలీసుల వాహన తనిఖీల్లో భారీగా అక్రమ మద్యం పట్టివేత,

## రూ.2.15 లక్షల విలువైన అక్రమ మద్యం,టాటా సుమో స్వాధీనం.,డ్రైవర్ పరారీ,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు1,2026:**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ఎ.రాజేందర్ సిబ్బందితో కలిసి శనివారం మధ్యాహ్నం ఆవుడం ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ నంబర్ వీఎ-34 వీ 9927 గల టాటా సుమో గోల్డ్ వాహనం చెన్నూర్ వైపు నుంచి వస్తుండగా పోలీసులు ఆపేందుకు ప్రయత్నించారు. అయితే డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వేగంగా వెళ్లిపోవడంతో అనుమానం వచ్చి పోలీసులు వాహనాన్ని వెంబడించారు.ఈ క్రమంలో భీమారం మండలం పోలంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి-63పై బస్‌స్టాప్ సమీపంలో వాహనాన్ని రోడ్డుపక్కన వదిలేసి డ్రైవర్ పరారయ్యాడు.అనంతరం పంచుల సమక్షంలో వాహనాన్ని తనిఖీ చేయగా భారీ మొత్తంలో అక్రమ మద్యం లభించింది. అందులో ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ 120 సీసాలు,రాయల్ స్టాగ్ విస్కీ 108 సీసాలు, హేవర్డ్స్ 5000 బీర్ 216 టిన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం మొత్తం విలువ రూ.2,15,100గా నిర్ధారించారు. అనంతరం మద్యం, టాటా సుమో వాహనాన్ని భీమారం పోలీస్ స్టేషన్‌కు తరలించి,తెలంగాణ ఎక్సైజ్ చట్టం--1968లోని సెక్షన్ 34(ఎ) కింద సుమోటో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పరారీలో ఉన్న వాహన డ్రైవర్ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, అక్రమ మద్యం రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని భీమారం ఎస్సై ఎ.రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏపీ టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## డిఆర్ఓ విజయ్ కుమార్

**నెల్లూరు, ఆగస్టు 1: జన సముద్రం జిల్లా ప్రతినిధి.**





జిల్లాలో ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీ టెట్)--2026 పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్ఓ విజయ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావుతో కలిసి ఏపీ టెట్ పరీక్షల నిర్వహణపై నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, జిల్లాలో ఆగస్టు 5 నుంచి 16వ తేదీ వరకు మొత్తం ఆరు పరీక్షా కేంద్రాల్లో ఏపీ టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 12,236 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని చెప్పారు.పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రవాణా, వైద్య సదుపాయాలు, భద్రత తదితర అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. పరీక్షల నిర్వహణలో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీరావుతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ బాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం అన్నసమారాధన



**మొగల్తూరు, ఆగస్టు 1 జనసముద్రం ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కొత్తట గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ రహదారి (ఎన్‌హెచ్--216) పక్కన వెలసి ఉన్న శ్రీ బాల వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం విశేష పూజలు, ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహించిన భారీ అఖండ అన్న సమారాధనలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయడంతో కార్యక్రమం ప్రశాంతంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



# కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ

- దేశవ్యాప్తంగా ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్రలు
- సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- కలవేన శంకర్
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

ఈరోజు మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి అధ్యక్షతగా బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ నిర్వహించడం జరిగినది

ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ నేడు భారతదేశం ఒక కీలకమైన మలుపులో నిలిచి ఉంది నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ దశాబ్దం క్రమంగా ఆందోళన నిరాశ మరియు పెరుగుతున్న కష్టాలకు దారితీసింది కానీ దానికి బదులుగా దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం భరించలేని ద్రవ్యోల్బణం ధరల



పెరుగుదల విస్తరిస్తున్న అసమానతలు బలహీనపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుంచిచుకుపోతున్న ప్రజాస్వామ్యం మరియు పెరుగుతున్న సామాజిక ఉద్రిక్తతలను ఎదుర్కొంటుంది అయినప్పటికీ మోడీ ప్రభుత్వం నుండి ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలని కోరినప్పుడల్లా ఈ చర్చను ఇతర అంశాల వైపునకు మళ్ళిస్తున్నారు సామాన్య పౌరుల రోజువారి సమస్యలను పరిష్కరించడానికి బదులుగా బిజెపి మరియు ఆర్ఎస్ఎస్ పదేపదే మతపరమైన ధ్రువీకరణ మానసిక విజ్ఞప్తులు మరి సృష్టించబడిన వివాదాల వైపు మొగ్గు చూపుతున్నాయి జవాబుతారితనం నుండి తప్పించుకోవడానికి మతాన్ని వాడుకుంటున్నారు వైఫల్యాలను దాచడానికి ద్వేషాన్ని ప్రోత్సహిస్తున్నారు ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన సమస్యల నుండి దృష్టిని మరల్చడానికి విభజను ప్రోత్సహిస్తున్నారు యువత పోటీ పరీక్షల కోసం ఏళ్ల తరబడి సన్నద్ధమవుతుంటే నియమాకాలు ఆలస్యం కావడం రద్దు కావడం లేదా వరుస పేపర్ లీకేజీల వల్ల పక్కదారి పట్టడం వంటివి జరుగుతున్నాయి మొన్న ఢిల్లీలో జరిగినటువంటి ఉద్యమమే నిదర్శనం దేశంలో మతోన్మాద బిజెపికి ఆర్ఎస్ఎస్ కు వ్యతిరేకంగా యువత విద్యార్థి లోకం నిరుద్యోగులు పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని వారు అన్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు
రామడుగు లక్ష్మణ్
సిపిఐ జిల్లా కార్యదర్శి
సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మిట్టపల్లి వెంకటస్వామి, మేకల దాసు, జోగుల మల్లయ్య, ఇప్పకాయల లింగయ్య, కే వీరభద్రయ్య, బొల్లం పూర్ణిమ,
జిల్లా కార్యవర్గ సభ్యులు
కారుకూరి నగేష్, కలిందర్ ఆలీ ఖాన్ ,దాగం మల్లేష్, చిప్ప నరసయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు పార్టీ ప్రజాసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎం ఈ ఓ ఇందిరాప్రసాద్.

పాఠశాల తనిఖీ.



**జన సముద్రం న్యూస్ ,ఆగస్టు 1 పుల్లల చెరువు.**

పుల్లల చెరువు మండలం లోని ఆర్. ఉమ్మడివరం గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ను మండల విద్యాశాఖదికారి ఎం. జె. ఇందిరాప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. పాఠశాల లోని రికార్డులను పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రూఫల్ నాయక్, సిబ్బంది సునీత, రూతమ్మ, నాగరాణి, సీఎం ఆర్ టి ప్రభాకర్ పాల్గొన్నారు.

# తల్లి పాల వారోత్సవాలు

- పొలంపల్లి అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో
- ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి ఆగస్టు 7 వరకు

పొలంపల్లి గ్రామంలోనీ అంగన్వాడి కేంద్రంలో శనివారం నాడు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు అంగన్ వాడి టీచర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. టీచర్, ఏఎన్ఎం, మాట్లాడుతూ,

తల్లి పాలు బిడ్డకు దేవుడిచ్చిన మొదటి టీకా. దీని గొప్పదనం గురించి అందరికీ తెలియజేయడానికి, తల్లులను ప్రోత్సహించడానికి జరుపుతారు. ఫీడింగ్ ఫర్ ఆల్ అందరికీ తల్లిపాలు మద్దతు,తల్లి పాల వల్ల లాభాలు బిడ్డకు రోగనిరోధక శక్తి, పెంచుతుంది జబ్బులు త్వరగా రావు పోషకాలు పూర్తిగా మొదటి 6 నెలలు వేరే ఏమీ ఆహారం ఇవద్దు ఎదుగుదల బాగుంటుంది, మెదడు, శరీరం ఆరోగ్యంగా పెరుగుతాయి అతిసారం, న్యుమోనియా రిస్క్ 50% తగ్గుతుంది, తల్లికి:రక్తస్రావం తగ్గుతుంది, కాన్పు తర్వాత త్వరగా కోలుకోవడానికి రొమ్ము



క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది, బరువు తగ్గడానికి సహాయపడుతుంది, తల్లి బిడ్డ బంధం బలపడుతుంది,ఆరోగ్యవంతమైన పిల్లలు. ఆసుపత్రి ఖర్చులు తగ్గుతాయి. పుట్టిన 1 గంటలోపుతల్లి పాలు ఇవ్వాలి గోల్డెన్ అవర్ మొదటి 6 నెలలు– తల్లి పాలు మాత్రమే. ఇవ్వాలి నీళ్లు కూడా ఇవ్వద్దు దీన్ని ఎక్స్‌క్లూసివ్ బ్రెస్ట్ ఫీడింగ్ అంటారు 6 నెలల నుంచి 2 సంవత్సరాల వరకు– తల్లి పాలతో పాటు అనుబంధ ఆహారం తల్లులకు సపోర్ట్ "పబ్లిక్‌లో పాలు ఇవ్వడానికి సిగ్గు అనే ఆలోచన మార్చాలి ఆఫీసుల్లో బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్ పనిచేసే తల్లులకు సౌకర్యం కుటుంబ సభ్యుల సహాయం తల్లికి విశ్రాంతి, మంచి ఆహారం ఇవ్వాలి, తప్పుడు ప్రచారం వద్దు ఫార్ములా పాలు కంపెనీల ప్రకటనలను నమ్మొద్దు అని అన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ మమత, ఏఎన్ఎం నాగమణి, ఆశ వర్కర్స్ లక్ష్మీ, పిల్లల తలలు స్వాతి,




సౌందర్య, మానస, లక్ష్మీ, చిన్నారులు పాల్గొన్నారు,

# పొట్టకూటి కోసం వచ్చి ప్రాణాలు కోల్పోయాడు

## పెట్రోల్ బంకు మేనేజర్ నిర్లక్ష్యంతోనే మా అబ్బాయి మృతి చెందాడు..



**నెల్లూరు, ఆగస్టు 1, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

కొడవలూరు మండలం బొడ్డువారిపాలెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అల్లూరి సీతారామరాజు జిల్లా చెందిన గిరిజన యువకుడు మృతి చెందాడు. పెట్రోల్ బంక్ మేనేజర్ లోకేష్ ఫిల్లింగ్ చేయాల్సిన యువకుడిని బ్యాంకు పనిమీద తన బైక్‌పై తీసుకెళ్లి మధ్యలో వదిలివేయడంతో ప్రమాదం జరిగిందని గిరిజనులు ఆరోపించారు. బాధ్యులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూకొడవలూరు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు.

# విద్యార్థులకు ఉచిత షూస్ పంపిణీ



పరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత షూస్ పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్,8వ వార్డు కౌన్సిలర్ హబీబ్ ఉనిస, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యూబ్, కో ఆప్షన్ నెంబర్స్ అక్బర్, అనెం ఆంజనేయులు షూస్ పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ..విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను అందిస్తూ వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య,మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం నిరంతరం పని చేస్తోంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ చిన్న నర్సింలు, సర్వర్,ప్రిన్సిపల్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



పరిగి పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీనరసింహ టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన పరిగి కాంగ్రెస్ పార్టీ నాయకులు. టిఫిన్ సెంటర్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు,మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్,పరిగి పట్టణ అధ్యక్షులు జి.రామకృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు జి.వెంకట్ రాములు, కోఆప్షన్ సభ్యులు ఆంజనేయులు, బాదం శ్రీనివాస్,సుల్తాన్పూర్ వెంకట్రాం రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ని 100శాతం పూర్తి చేయండి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్



చౌడాపూర్ మండలం మరికల్ గ్రామ పంచాయితీలలో ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఓ ,బి ఎల్ ఎ లతో శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది.చంద్రశేఖర్ మాట్లాడుతు.... గ్రామ పంచాయతీ సర్పంచ్ బి ఎల్ ఎ, బి ఎల్ ఓ లకి సహకరించి ఎస్ఐఆర్ ని 100 శాతం పూర్తి చేయాలనీ సూచించారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి,దామోదర్ రెడ్డి,చిన్న కుర్వ వెంకటయ్య,పిఎసిఎస్ డైరెక్టర్, నడిమింటి శివకుమార్,నర్సిములు యస్వంత్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన మారుతీ కిరణ్



జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ను వారి కార్యాలయంలో బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ గేరింటి కేశవులు,బీజేపీ పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహ,పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు దోమ రమేష్ కుమార్, శ్యాంసుందర్, వికారాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా కో–కన్వీనర్ వార్ల ఆంజనేయులు , బీజేవైఎం వికారాబాద్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్,పరిగి పట్టణ కార్యదర్శి జై శ్రీరామ్,బీజేపీ నాయకులు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫలహార బండి ఊరేగింపునకు ఆహ్వాన పత్రిక



పరిగి పట్టణ కేంద్రంలో ఆగస్టు 4వ తేదీన నిర్వహించనున్న శ్రీశ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి పలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ యూత్ మినిస్ట్రీ అసోసియేషన్ సభ్యులు బీజేపీ పరిగి అసెంబ్లీ ఇన్‌చార్జ్ మారుతి కిరణ్ బూనేటి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ మినిస్ట్రీ అసోసియేషన్ కమిటీ సభ్యులు, యువకులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నా బావు SATHE జయంతి వేడుకలు...

**జనసముద్రం న్యూస్ ఆగస్టు:01**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విగ్రహావిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్సీ డి రాజేశ్వర్.

సామాజిక విప్లవకారుడు, ప్రముఖ రచయిత 105వ జయంతి పూర్తి అయి 106 జయంతి పురస్కరించుకుని చంద్రశేఖర్ నగర్ కాలనీలో అన్నా బాబు య్స్త్రవ యొక్క విగ్రహావిష్కరణ మాజీ ఎమ్మెల్సీ డి. రాజేశ్వర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి హాజరై మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షను విడి, శ్రామిక వర్గాల హక్కులను కాపాడుతూ, విద్య ద్వారా ప్రతి ఒక్కరు సాధికారత సాధిస్తారని సందేశం ఇచ్చిన ప్రముఖ రచయిత మరియు సామాజిక విప్లవకారుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు భక్తవత్సలం ఢిల్లీ మరియు మురళి తదితరులు పాల్గొన్నారు

# ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అధ్యక్షుడిగా జక్కుల మురళి

**జన సముద్రం న్యూస్ ఆగస్టు2 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ప్రతినిధి రిపోర్టర్ అలవాల రవికుమార్ హుజూర్నగర్**



పట్టణ అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా జక్కుల మురళి ఏకగ్రీవంగా ఎన్నుకోబడినాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో వీడియో గ్రాఫర్స్ అందరూ కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని కోరారు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ తమ హక్కుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే మన సమస్యలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందుతాయని హుజూర్నగర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల మురళి కోరినారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్ పాల్గొన్నారు

## చీమిలేటిపల్లెలో శిశు దివస్, తల్లిపాల వారోత్సవాలు









అర్ధవీడు ఆగస్టు 1 (జన సముద్రం న్యూస్)

అర్ధవీడు మండలంలోని అర్ధవీడు గ్రామ పంచాయతీ పరిధిలోని చీమిలేటిపల్లె గ్రామంలోని కోడ్ నంబర్136 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం శిశు దివస్, తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీఎస్ సూపర్వైజర్ డి.రమీజాబి మాట్లాడుతూ,
నవచేతన కార్యక్రమం ద్వారా 03 సంవత్సరాల చిన్నారుల ఎదుగుదల, మెదడు వికాసానికి ప్రేరణాత్మక ఆటలు, నృత్యాలు ఎంతో దోహదపడతాయని తల్లులకు వివరించారు.
ఆగస్టు 1 నుంచి 8వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. శిశువు పుట్టిన వెంటనే ముర్రుపాలు తప్పనిసరిగా పట్టించాలని, పుట్టినప్పటి నుంచి తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఈ కాలంలో నీటితో సహా ఎలాంటి ద్రవ పదార్థాలు,ఇతరపానీయాలు ఇవ్వకూడదని సూచించారు.
అనంతరం ఏడో నెల నుంచి తల్లిపాలతో పాటు వయస్సుకు తగినఅనుబంధ ఆహారాన్ని ప్రారంభించాలని అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా అర్ధవీడు సెక్టార్ పరిధిలోని 140, 141, 143 అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.
కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, తల్లులు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## జనసముద్రం కథనానికి అధికారుల స్పందన
## మొగల్తూరు చేపల మార్కెట్‌లో శానిటేషన్ పనులు పూర్తి


మొగల్తూరు చేపల మార్కెట్లో శానిటేషన్ కరువు

- పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు
- బాత్రూంల దుస్థితితో వ్యాపారులు వినియోగదారుల ఆవేదన

మొగల్తూరు జులై 31
జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి

మొగల్తూరు చేపల మార్కెట్లో శానిటేషన్ పూర్తిగా దెబ్బతిందని వ్యాపారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లోని మరుగుదొడ్ల పరిస్థితి అత్యంత దారుణంగా మారిందని, శుభ్రపరిచే పనులు సక్రమంగా జరగకపోవడంతో దుర్వాసన వెదజల్లుతూ అస్వచ్ఛ వాతావరణం నెలకొన్నట్లు వారు తెలిపారు. బాత్రూంలలో మురుగు పేరుకుపోవడం, గోడలపై తేమ, బూజు ఏర్పడడం, మరుగుదొడ్ల బయట మురుగునీరు నిల్వ ఉండడం వల్ల మార్కెట్‌కు వచ్చే వ్యాపారులు, చేపలు కొనుగోలు చేసే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. చేపల మార్కెట్ కి ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతంలో పారిశుద్ధ్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం సరికాదని వారు మండిపడ్డారు. డ్రైనేజీలో తొలగించిన వ్యర్థాలపై శానిటేషన్ ప్రక్రియ పూర్తిగా కనుమరుగైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరుగుదొడ్లను పూర్తిగా శుభ్రపరచడంతో పాటు, మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచి, ప్రతిరోజూ పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని వ్యాపారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.





మొగల్తూరు, ఆగస్టు 1 జనసముద్రం ప్రతినిధి

మొగల్తూరు చేపల మార్కెట్‌లో నెలకొన్న శానిటేషన్ సమస్యలపై జనసముద్రం పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మార్కెట్‌లో పారిశుద్ధ్య లోపాలు, డ్రైనేజీలు, అపరిశుభ్ర వాతావరణం, బాత్రూముల దుస్థితిపై వెలువడిన వార్త నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. శనివారం మార్కెట్‌ను పరిశీలించిన అధికారులు శానిటేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా శుభ్రత పనులు నిర్వహించారు. చెత్తను తొలగించడం, శుభ్రపరచడం వంటి పనులు చేపట్టారు.
ఈ సందర్భంగా స్థానిక వ్యాపారులు, ప్రజలు విలేఖరి ధనుంజయ్ కు జనసముద్రం పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన మీడియా కారణంగానే అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభించారని పేర్కొన్నారు. మున్ముందు కూడా మార్కెట్‌లో పారిశుద్ధ్యాన్ని నిరంతరం నిర్వహించాలని వారు అధికారులను కోరారు.

## జానపద గిరిజన విజ్ఞానపీఠంలో అగష్టు 6,7న ఎంఏ తెలుగు ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు
### జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న

హనుమకొండ ఆగస్టు 01(జనసముద్రం)

వరంగల్ హంటర్ రోడ్లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో 2026-2027 సంవత్సరానికి ఎంఏ తెలుగు రెగ్యులర్ కోర్సు ప్రవేశానికి అగష్టు 6,7న ఎంఏ తెలుగు ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వివరాల కోసం 99891 39136, 99894




17299,సెల్‌నెంబర్లద్వారాసంప్రదించాలని సూచించారు.

## ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు పేద కుటుంబాలకు ఆసరా: బొమ్మిన శేషగిరిరావు



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఆగష్టు 1;

ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ పేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షులు బొమ్మిన శేషగిరిరావు అన్నారు. శనివారం ఆయన సచివాలయం సిబ్బంది తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు.

## మాచర్ల పట్టణంలోని 8వ వార్డులో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 1;

ఆగష్టు నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మాచర్ల పట్టణంలోని 8వ వార్డులో శనివారం జరిగింది.
ఈ కార్యక్రమంలో 86వ బూత్ ఇంచార్జ్ భాగం హనుమంతరావు సచివాలయం సిబ్బంది తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేశారు.





## అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.7 వేల ఆర్థిక సాయం అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డి

ఆగస్టు 1 (జన సముద్రం న్యూస్)

చారకొండ మండలం:-జేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నెమలిగుట్ట తండాకు చెందిన కొర్రావత్ నీరు అనారోగ్యంతో శుక్రవారం (31-07-2026) మృతి చెందారు. ఈ విషాదకర ఘటన గురించి వార్డ్ సభ్యులు డీజే గోపాల్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.
మృతుడికుటుంబానికిఅండగానిలుస్తూ,అంత్యక్రియ



ల ఖర్చుల నిమిత్తం రూ.7 వేల ఆర్థిక సహాయాన్ని డీజే గోపాల్ ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,కొర్రావత్ నీరు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.
అనంతరం మాజీ ఎంపీటీసీ నృపాల్,వార్డ్ మెంబర్ డీజేగోపాల్,పవన్,జేపల్లిరవికిష్టన్,మున్నా, మణిరామ్‌తదితరులుపార్థివ దేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.

## విజ్ఞాన్ విద్యాలయంలో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ఘనంగా బోనాల వేడుకలు
### విద్యార్థుల బోనాలు, పోతురాజు విన్యాసాలు, జానపద నృత్యాలు ఆకట్టుకున్న వేడుకలు







ఎల్కతుర్తి, ఆగస్టు 1,(జనసముద్రం)

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలోని విజ్ఞాన్ విద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా బోనాల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.
సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి నిర్వహించిన ఈ వేడుకలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.పాఠశాల ఆవరణను రంగురంగుల తోరణాలు, పూల అలంకరణలు, ముగ్గులతో సుందరంగా తీర్చిదిద్దారు.
విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో తలపై అలంకరించిన బోనాలను మోసుకుంటూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. డప్పుల చప్పుళ్లు, మేళతాళాల నడుమ సాగిన బోనాల ఊరేగింపు తెలంగాణ జానపద సంస్కృతిని తలపించేలా సాగింది. ఈ సందర్భంగా పోతురాజు వేషధారణలో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారి వేషధారణలో చిన్నారులు చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను భక్తి భావంలో ముంచెత్తగా, జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థుల ప్రతిభకు తల్లిదండ్రులు, గ్రామస్థులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.
విద్యార్థులు తెలంగాణ సంప్రదాయాలను ప్రత్యక్షంగా తెలుసుకునేలా, సంస్కృతి పట్ల గౌరవం పెంపొందేలా ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.
ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు భారతీయ విలువలు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం కూడా విద్యాసంస్థ బాధ్యతేనని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ఈ ఏడాది పంటలు సమృద్ధిగా పండాలని,గ్రామప్రజలుఆరోగ్యంగా,సుఖశాంతుల తో జీవించాలని, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
అలాగే విద్యార్థులందరూ విద్యలో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించి తల్లిదండ్రులకు,
పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య సభ్యులు నడిపెల్లి ప్రభాకర్ రావు, రాధ నడిపెల్లి, సుధీర్ కుమార్, గీతాశ్రీతో పాటు ఉపాధ్యాయులు షెహనాజ్, రాణి, శ్వేత, అసిఫా పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా విజయవంతంగా ముగిసింది.

## చారిత్రక రుద్రేశ్వర ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం
### రూ.10 లక్షలతో క్యూలైన్ల ప్రారంభం.. రూ.2 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం

హనుమకొండ, ఆగస్టు 01,(జనసముద్రం)

చారిత్రక ప్రాధాన్యం కలిగిన వేయి స్తంభాల గుడి (శ్రీ రుద్రేశ్వర ఆలయం)లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ మెట్ల నుంచి గర్భగుడి, నాట్యమండపం వరకు సుమారు రూ. 10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన క్యూలైన్లను శుక్రవారం కేంద్ర పురావస్తు శాఖ సూపరింటెండెంట్ నిహాల్ దాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు కృష్ణచైతన్య, అజిత్, సీఏ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.
ఆలయ కార్యనిర్వహణాధికారి డి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ , ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన అధికారులు, రూ. 2 కోట్ల నిధులతో కళ్యాణ మండపం చుట్టూ ప్రదక్షిణ మార్గం అభివృద్ధి, దెబ్బతిన్న ద్వారపాలక విగ్రహాలను తమిళనాడు శిల్పులతో పునర్నిర్మించి



పునఃప్రతిష్ఠ చేపట్టనున్నట్లు తెలిపారు.
అలాగే ఆలయ ప్రాంగణంలో భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు అందమైన గార్డెన్ ఏర్పాటు కోసం భూమిపూజ నిర్వహించారు.
ఈ సందర్భంగా సూపరింటెండెంట్ నిహాల్ దాస్ మాట్లాడుతూ, కళ్యాణ మండపంలో వర్షపు నీరు నిల్వ కాకుండా ఉండేందుకు సుమారు రూ. 30 లక్షలతో పైకప్పు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. నంది మండపం పునరుద్ధరణతో పాటు విద్యుత్ ప్రకాశ ఏర్పాట్లు కూడా త్వరలో పూర్తవుతాయని చెప్పారు. గతంలో రాష్ట్ర పర్యాటక శాఖ పార్కింగ్ కోసం కొనుగోలు చేసిన భూమిని పురావస్తు శాఖకు బదిలీ చేసే ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని, అవసరమైన అనుమతులు ( ఎన్ ఓ సి) లభించిన వెంటనేఆ ప్రాంతంలో భక్తుల కోసం బాత్‌రూమ్‌లు, టాయిలెట్లు నిర్మిస్తామని వెల్లడించారు. కాకతీయుల కాలం నాటి వైభవాన్ని పునరుద్ధరించడమే పురావస్తు శాఖ లక్ష్యమని పేర్కొన్న ఆయన, ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వానికి రూ. 14.కోట్ల14 లక్షల ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నిధులు విడుదలైన వెంటనే ఆలయం చుట్టూ పురావస్తు తవ్వకాలు చేపట్టి, ఆలయ అసలు నిర్మాణాన్ని వెలికితీసే పనులను ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు, ఈఆర్వో కొండ, జిల్లా పురావస్తు అధికారి అజిత్, సీఏ వంశీకృష్ణ, సార్జెంట్ షెర్లిన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## 12, 22వ వార్డ్ లలో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం, ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్ల కార్యక్రమం

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 1;

మాచర్ల పట్టణంలోని 12, 22వ వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మరియు 'ఇంటింటికి తెలుగుదేశం (ప్రభుత్వ సంక్షేమ విజయాలను వివరించే) కార్యక్రమం' లో భాగంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటించటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొమెర అనంతరాములు, టీడీపీ సీనియర్ నాయకులు యొనుముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, రెడ్య నాయక్, వజ్రం నాయక్, 90, 57వ బూత్ ఇన్‌చార్జ్ బత్తుల నీలం రాజు, కొమెర శ్రీను, 22,12వ వార్డ్ అధ్యక్షులు బత్తుల దుర్గారావు, దేరంగుల పెద్ద దాసరయ్య, టిడిపి కార్యకర్తలు ఓర్సు నీలం రాజు, బత్తుల చిన్నబ్బాయి, బత్తుల మల్లిఖార్జున, దేరంగుల సైదులు, మంజుల అంజి, టిడిపి మహిళా కార్యకర్తలు పచ్చిపాల అనురాధ, కొమెర లక్ష్మి, మంజుల సునీత మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పిచ్చయ్యబాయితండా లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం
### పాల్గొన్న క్లస్టర్ ఇంఛార్జ్ రొండి ఆంజినేయులు



జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఆగష్టు 1;

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి




మండలంలోని లోయపల్లి పంచాయతీలో గల పిచ్చయబాయితండా గ్రామ పరిధిలో రెండేళ్ల పాలన లో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించే ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం లో భాగంగా డోర్ టు డోర్ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ "ఇంటింటికి తెలుగు దేశం" కార్యక్రమంలో వెల్దుర్తి మండలం క్లస్టర్ ఇన్చార్జ్ రొండి ఆంజనేయులు, వెల్దుర్తి మండలం ప్రధాన కార్యదర్శి కంబసాని సాంబయ్య, 134వ బూత్ ఇంచార్జ్ శ్రీను నాయక్, తండా వాసులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం ,ఆగస్టు 2,2026

# ద్వారకాతిరుమలలో నేడు...

## జనసేన నేత దిరిశన ఫాతిమా రాణి ఆధ్వర్యంలో "మాదిగ మాస్టిన్ల" సాహస విన్యాసాల కళా ప్రదర్శన.




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో, అంతరించిపోతున్న సాంప్రదాయ కళలకు ఆదరణ కల్పించి, కళాకారులను గౌరవించే దిశగా సామాజిక వేత్త, గోపాలపురం నియోజకవర్గం జనసేన నేత దిరిశన ఫాతిమా రాణి ఆధ్వర్యంలో నేడు ఆదివారం ద్వారకాతిరుమలలో 'మాదిగ మాస్టిన్ల సాహస విన్యాసాల కళా ప్రదర్శన' నిర్వహించనున్నారు. ద్వారకాతిరుమల శివారులో విర్డ్ ఆసుపత్రి ప్రక్కన ఉదయం 10:00 గంటలకు ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రారంభం కానుంది. తెలుగు నేల జానపద సంస్కృతిలో అంతర్భాగమైన ప్రాచీన సాహస కళలను తమ ప్రాణాలను పణంగా పెట్టి తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న "రియల్ హీరోస్" మాదిగ మాస్టిన్లు జీవన విధానం, వారి వేషభాషలు మరియు అద్భుత శారీరక సాహస విన్యాసాలు ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

**ముఖ్యమైన విన్యాసాలు.**
కత్తులతో సాము గరిడీలు మరియు ప్రమాదకర వీధి విన్యాసాలు. బరువైన వాహనాలను వెంట్రుకలతో లాగే సాహస ప్రదర్శన. ఛాతీపై బండరాళ్లను పగలగొట్టే ధైర్య ప్రదర్శన. సాంప్రదాయ డప్పు, కిన్నెర వాయిద్యాలతో జానపద కళా ప్రదర్శన. కాయకష్టం చేసుకుంటూ, ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న ఈ విలక్షణ కళాకారుల ప్రతిభను తిలకించి ప్రోత్సహించడం మనందరి సామాజిక బాధ్యత అని నిర్వాహకులు తెలిపారు. కావున గోదావరి జిల్లాల ప్రజలు, కళాభిమానులు, జనసైనికులు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా దిరిశన ఫాతిమా రాణి కోరారు.

# కాలిన మోటార్ ను రిపేర్ చేయించి ప్రజల నీటి ఆవస్థను తీర్చిన దాంపూర్ సర్పంచ్



**జననాడి న్యూస్ : మంచిర్యాల జిల్లా, భీమారం మండల ప్రతినిధి,మడే తిరుపతి,ఆగష్టు 2**
భీమారం మండలం లోని దాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తగూడం హనుమాన్ టెంపుల్ వద్ద నీటి సరఫరా కోసం ఉపయోగించే మోటార్ కాలిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రిపేర్ పూర్తి చేసిన అనంతరం ఈ రోజు ఉదయం మోటార్‌ను తిరిగి అమర్చడం జరిగింది.
ప్రస్తుతంనీటి సరఫరా సాధారణ స్థితికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు పూర్తయ్యాయి అని దాంపూర్ గ్రామ సర్పంచ్ చేగొండ కుమార్ తెలియజేశారు . ప్రజలకు ఎల్లప్పుడూ మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటానని అన్నారు. మోటార్ రిపేర్ చేసి తమ నీటి కొరతను తీర్చిన సర్పంచ్ కు గ్రామ ప్రజల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యకర్మములో గ్రామ ప్రజలు , పంచాయతీ కార్యదర్శి పాలుగొన్నారు.

# సామాజిక పింఛన్లతో పేద కుటుంబాలకు ఆసరా: కటికల బాలకృష్ణ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఆగష్టు 1:**
రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పింఛన్లతో పేదకుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ అన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీల్లో సచివాలయ ఉద్యోగులు బుధవారం ఇంటింటికీ తిరిగి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు కారంపూడి లోని ఎన్టీఆర్ బీసీ కాలనీలో పింఛన్ల పంపిణీలో బాలకృష్ణ పాల్గొని ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా పింఛన్ లబ్ధిదారులకు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామిని దర్శించుకున్న ఇంచార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు






**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 1:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారిని రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు శనివారం దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు వారికి ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.
అనంతరం, ఆలయ నిత్యన్నదాన సత్రాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు సందర్శించి, భక్తులకు అందుతున్న వసతులు, అన్నదాన క్యాంటీన్ నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. క్యాంటీన్‌లో స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించి, అనంతరం వారితో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు నాణ్యమైన, రుచికరమైన ప్రసాదాన్ని నిరంతరం అందించాలని ఈ సందర్భంగా ఆయన నిత్యన్నదాన సత్రం నిర్వాహకులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో పలువురు ఒంటిమిట్ట మదుగు రాజంపేట టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి.

## -చెంచీరెడ్డి పెద్ద ఖర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి.



**జన సముద్రం న్యూస్ , ఆగస్టు 1,పుల్లల చెరువు.**
మండలం లోని మల్లపాలెం గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల. రమణారెడ్డి తండ్రి చెంచీరెడ్డి ఇటీవల స్వర్గస్థులయ్యారు. శనివారం జరిగిన చెంచీరెడ్డి పెద్ద కర్మ లో ఎమ్మెల్యే తాటిపర్తి. చంద్రశేఖర్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. చెంచీరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దోమకాల. వెంకటేశ్వర్లు, యర్రగొండపాలెం వైసీపీ కన్వీనర్ ఏకుల. ముసలారెడ్డివైసీపీ నాయకులు విజయభాస్కర్, వై. వెంకటేశ్వరరెడ్డి,కే. ఓబుళరెడ్డి,ఆవుల. కోటివీరారెడ్డి, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, తమ్మినేని. సత్యనారాయణరెడ్డి కొర్ల కుంట. జానకి రఘు, వేముల. వెంకటేశ్వర్లు, రామావత్. అరుణా బాయి, వివిధ గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహనీయుల మార్గంలోనే మన ప్రయాణం

- కుల వ్యవస్థ రద్దు ఆర్థిక సమానత్వం మతసామరస్యం మన ధేయం
- లింగ వివక్షతతో పాటు సమాజంలో కొనసాగుతున్న అసమానతలను నిర్మూలించి సమ భావనతో కూడిన నూతన సమాజనిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిద్దాం



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 01**
పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జ్ పుట్ట రవి మాదిగ నాయకత్వంలో ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అందే శామ్యూల్ మాదిగ గారి అధ్యక్షతన మాదిగ కుల బంధువులు మరియు యువకులతోటి సమావేశం నిర్వహించడం జరిగింది
ఈ సమావేశం లో ఎమ్మెస్ పి నాయకులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది
గౌతమ బుద్ధ మొదలు సంత్ రవిదాస్ వరకు పూలే నుండి మొదలు అంబేద్కర్ జగిజీవన్ కాన్షిరామ్ లు వారి వారి జీవితకాలమంతా సమాజంలో కొనసాగుతున్న అన్ని రకాల అసమానతలు తొలగిపోవాలని పోరాడినవారే ఈనాడు ఎస్సీ ఎస్టీలతో పాటు బీసీ మైనారిటీ అలాగే అగ్రకులాలలోని పేదలు ఎంతో కొంత స్వేచ్ఛను పొందుతున్నారంటే అత్యంత దయానీయమైన జీవితాలు గడిపిన ఈ వర్గాలు రాజ్యాంగం ద్వారా సక్రమించిన కొన్ని హక్కులను అవకాశాలను పొందుతున్నారంటే అది కూడా ఆ మహనీయులు నాడు కొనసాగించిన పోరాట ఫలాలే అనేది ముమ్మాటికి వాస్తవం
దేశంలో ప్రపంచంలో జనాభాలో సగమైన మహిళలు అనునిత్యం వివక్షతకు దాడులకు అవమానాలకుహత్యలకుఅత్యాచారులకుగురవుతూనే ఉన్నారు
ఒక్క మాటలో చెప్పాలంటే దేశంలో ఎక్కడ చూసినా రాజ్యాంగ స్ఫూర్తి కనుమరుగై అన్ని వ్యవస్థల్లో అసమానతలు పెరిగాయి అంటే మన ముందు తరం మహనీయులు తలలు కన్నా ఒక నూతన వ్యవస్థ ఇంకా ఏర్పడలేదనేది పచ్చి నిజం ఈ నేపథ్యంలో ఆ మహనీయులు కలలుగన్న నూతన సమాజ నిర్మాణం కై మనమంతా చిత్త శుద్ధితో పని చేద్దాం
అందుకోసం ఇప్పటికే మనకున్న సంఘాలన్నీ ఈ కృషిలో ప్రధాన పాత్ర పోషించాల్సి ఉంది
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నాం మనకు 9% రిజర్వేషన్లుకేటాయించడం జరిగింది. అందుకని మన మాదిగ బిడ్డలు మంచిగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు సాధించే విధంగా గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ కుల పెద్దలకు తెలియజేస్తూ మన బిడ్డలను మంచి ప్రయోజకులను చేసే విధంగా వాళ్లకు తెలియజేసే బాధ్యత మనందరి పైన ఉన్నదని తెలియజేయడం జరుగుతుంది. అందుకని ప్రతి ఒక్కరు రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ పరంగా మన వర్గీకరణ 9 శాతం ఫలాలను ప్రతి మాదిగబిడ్డలుఉపయోగించుకోవాలనికోరుచున్నాము
నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ,అందే సురేష్ మాదిగ అధ్యక్షులు,అందే దేవరాజు మాదిగఉపాధ్యక్షులు, అందె భరత్ మాదిగ ప్రధాన కార్యదర్శి,మండే రాజు మాదిగకార్యదర్శి,అందే సంతోష్ మాదిగ సంయుక్త కార్యదర్శి,అందే రాజు మాదిగ,కార్యవర్గ సభ్యులు, మార్వాడి వంశీ మాదిగ ,దానం చంద్రకాంత్ మాదిగ అందే బాల్నర్సాదిగ,ఈ కమిటీని కుల పెద్దలు యువకులు అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకొని కుల పెద్దలు,ఎన్నుకున్న కమిటీని శాలవాలతోని సన్మానించడం జరిగింది,అదే నల్ల పోచయ్య మాదిగ అందే పెద్ద మల్లయ్య మాదిగ నరసయ్య మాదిగ దాసరి నరసయ్య మాదిగ బొల్లి లింగయ్య మాదిగ అందే బాలయ్య మాదిగఅంబేద్కర్ సంఘనాయకులుసులబాంధవులందరూ పాల్గొన్నారు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎన్ఎస్పి నాయకులు అందే సామ్యూల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్

# శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో మహా అన్నదాన కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఆగష్టు 1:**
మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ప్రతి శనివారం దాతల సహాయంతో మహా అన్నదాన కార్యక్రమం 300 మందికి నిర్వహించడం జరుగుతుంది. ఈ శనివారం దాతలుగా 150 మందికి కీర్తిశేషులు వెలుగూరి. శేషారత్నం జ్ఞాపకార్ధ సహకరించిన వారు వెలుగూరి నాగేశ్వరావు మరియు కుటుంబ సభ్యులు, మరో 150 మందికి చిటిప్రోలు ప్రవీణ్ కుమార్ ధర్మపత్నిధనలక్ష్మి శివ సాయి ఆర్యభవన్ మంగళగిరి, ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి, ఒప్పిచర్ల, తొలిచూరిశరత్ బాబు ధర్మపత్ని భాగ్యలక్ష్మి కార్తికేయ పౌల్ట్రీ ఫీడ్స్, అందరూ కలిసి 300 మందికి సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు వెలుగూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మనిషి ఆకలి తీర్చటం గొప్ప సంకల్పం అన్నం పరబ్రహ్మ స్వరూపం ఇటువంటి కార్యక్రమానికి దాతలుగా ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించి ముందుకు నడిపించాలని తెలిపారు, నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి,పల్లా పద్మ, చింతల శారద, సముద్రాల పద్మ, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, ఊటుకూరి వెంకాయమ్మ, సూరే ధనలక్ష్మి, యక్కల రమాదేవి, బచ్చు నాగమణి, గుండా కమల కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# 'ఎస్సీ గ్రామాల్లో ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమానికి విశేష స్పందన

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 1:**
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు మెచ్చిన పాలనను ప్రభుత్వం అందిస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు పేర్కొన్నారు.
శనివారం ఒంటిమిట్ట మండలం, పెన్నపేరూరు ఎస్సీ కాలనీ నందు పర్యటిస్తూ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.
ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని జగన్ మోహన్ రాజు గారుతెలియజేశారు.
అదేవిధంగాఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజల నుండివిశేష స్పందన కూడాలభిస్తుందన్నారు. అంతేకాకుండా పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలోని ప్రతి వీధిలోనూ,ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో చమర్తి మమేకమయ్యారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును జగన్ మోహన్ రాజు గారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ వైస్ చైర్మన్ చెంగల్ రాయుడు ,మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి,జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య , మండల సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు, ,ఈశ్వరయ్య,నామాలవెంకటయ్య,గజ్జల శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసయ్య , నల్లగొండ సుబ్బారెడ్డి,సాలాబాద్‌బుజ్జి,ప్రతాప్‌రెడ్డి,రాజశేఖర్‌యాదవ్, రాజారాజారెడ్డి, శంకర్, మధుఎంపీటీసీ భాష, బాల మునయ్య , అయ్యవారయ్య , చంద్ర, చిన్నారి,తదితరులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మీ అవినీతిని ఎండగట్టే వరకు పోరాటం ఆగదు డి ఎస్సీ అక్రమాలపై దర్యాప్తు జరపాల్సిందే!


- విద్యాశాఖ మంత్రి లోకేష్ తన బాధ్యతలనుండి తప్పుకోవాలి
- మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు డిమాండ్



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది ఆగస్టు 1**
అల్లూరి జిల్లా పాడేరు కూటమి ప్రభుత్వ అక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకొని వెళ్లి ప్రజల్లో ఎండగట్టడమే ధ్యేయంగా తమ పోరాటం కొనసాగుతుందని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో డీఎస్సీ అక్రమాలపై వినతి పత్రం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడారు. డీఎస్సీలో అక్రమాలను తేటతెల్లం చేస్తూ వైఎస్అర్ సి పి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధారాలతో సహా అభ్యర్థుల సమక్షంలో వివరాలను వెల్లడించిన నేటి వరకు కనీసం దర్యాప్తుకు ఆదేశించకపోవడం సోచనీయమన్నారు. ప్రతి సమయంలోనూ జగన్మోహన్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటుందని అన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ కు చిత్తశుద్ధి ఉంటే తన బాధ్యతలనుంచి తప్పుకొని సిబిఐతో డిఎస్సీ అక్రమాలపై విచారణజరిపించాలని అప్పుడే విచారణ పారదర్శకంగా జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ అర్ సిపీ జిల్లా అధ్యక్షులు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాజ విశ్వేశ్వర రాజు అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం,మాజీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కోటగుల్లి భాగ్యలక్ష్మి నియోజకవర్గ పరిశీలకులు సత్యారావు, 11 మండలాల వై ఎస్ అర్ సిపీ నాయకులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

# మా కులం మాకు ఇప్పించండి





**జనసముద్రంన్యూస్,ఏలూరు సిటీ,01.08.2026**

స్థానిక 3వ డివిజన్ నందు గల ఐ.కె.పి.భవన్ కి సంబంధించిన ప్రాంతంలో నివాసితులయిన ఎస్.సి సామాజిక వర్గానికి చెందిన అనేక మందిని ఆన్లైన్ నందు బిసి.బి( శ్రీ శయన) కు మార్చారని,దీనికి కారకులయిన వారిపై విచారణ జరిపించి న్యాయం చేయాలని దళిత ప్రజా సమితి అధ్యక్షులు కాపుదాసి రవికుమ్మార్ తెలియచేశారు.వివరాలలోనికి వెళ్ళితే పుట్టిన నాటి నుండి 3 డివిజన్ నవాబుపేట ,మరియు నవాబుపేట కాలనీ నందు నివాసముండి దళిత ఉద్యమాలలో ఒక్క ఉద్యమకారులుగా పోరాడుతూ దళితుల హక్కులను కాపాడటంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న వ్యక్తులనే ఈ విధంగా కులం మార్చేస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు.అనేక మంది విద్యార్థులు సచివలయాలలో కులం కొరకు ధరకాస్తూ చేయగా వారికి కూడా బిసి.బి అని ఉండటంతో ఆందోళన చెంది తసీల్ధార్ కార్యాలయం చుట్టూ తిరగగా మాన్యువల్ సర్టిఫికెట్ మంజూరు చేసిన్నట్లు తెలియచేశారు.ఈ విధంగా కులాలు ఎవరి సమ్మతంతో మార్చరో తెలియాలని గతంలో కూడా డివిజన్ మొత్తం కలిపి 3 మహిళ,1 పురుషుడు మాత్రమే అంటే కేవలం 4 ఎస్.సి కులానికి చెందిన వారు ఉన్నారని చెప్పి తప్పుడు లెక్కలు చూపించి ఎన్నికలలో రిజర్వేషన్లు తారుమారు చేశారని,ఇప్పుడు ఏకంగా కులాలను మార్చేసారని దీనికి కారకులయిన వారిని కనిపెట్టి తగ్గ చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో సదరు విషయాన్ని సెంట్రల్ ఎస్.సి , ఎస్.టి కమిషను వరకు తీసుకువెళ్లయిన డివిజన్ లో ఉన్న ఎస్.సి లను కాపాడుకుంటామని నిద్రపోతున్న అధికార యంత్రంగం ఇప్పటి కైనా కళ్ళుతెరిచి కులాలు మార్చిన వారిపై చర్యలు తీసుకోవలని దళిత ప్రజా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాపుదాసి రవికుమార్ తెలియచేశారు.

# తక్కువ ధరకు 5 కోట్ల భూమి అంటూ ఎర... 14 లక్షలు టోకరా

- నకిలీ పాసుపుస్తకాలతో మోసగించిన ఐదుగురు సభ్యుల ముఠా అరెస్ట్..
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ.





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఆగస్టు 01:**

అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. గారు ఒక భారీ భూమోసం కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

కదిరి పలమనేరు జాతీయ రహదారి ప్రక్కన బసినికొండ పంచాయతీ పరిధిలో సుమారు 5 కోట్ల రూపాయల విలువైన 2.52 ఎకరాల (సర్వే నంబర్లు 773/ఙ, 773/2ఙ, 773/దీ, 773/2ూ, 553/1ఙ3) భూమిని కేవలం రూ. 13 లక్షలకే ఇస్తామని నిందితులు మదనపల్లెకు చెందిన బాధితురాలు పొన్నంరెడ్డి శోభారాణి మరియు ఆమె భర్త పుల్లారెడ్డిలను నమ్మించారు. ముందస్తు పథకం ప్రకారం పొలం వద్దకు తీసుకెళ్లి కొలతలు వేయించి, 01-09-2025న రూ. 13 లక్షలు నగదుగా తీసుకొని అగ్రిమెంట్ రాసిచ్చారు. ఆ తర్వాత పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పిస్తామని చెప్పి మరో రూ. 1,00,000/- తీసుకొని, తహసీల్దార్ సంతకం ఉన్నట్లుగా నకిలీ (ఫోర్జరీ) పాస్ పుస్తకాలను సృష్టించి బాధితులకు అందజేశారు.

అయితే, తమకు ఇచ్చిన పాస్ పుస్తకాలు నకిలీవని, సదరుభూమిని అప్పటికే ఇతరులకు విక్రయించారని తెలుసుకున్న బాధితులు నిందితులను నిలదీశారు. డబ్బులు తిరిగి ఇవ్వకపోగా, నిందితులు ప్రాణహాని కలిగిస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. దీనిపై బాధితురాలు 29-07-2026న మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, యఫ్. ఐ. ఆర్ చీశీ.220/2026 గా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక విచారణలో మోసం నిర్ధారణ కావడంతో చట్టపరమైన చర్యలు చేపట్టారు.

జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి గారి ఆదేశాల మేరకు, మదనపల్లె డీఎస్పీ శ్రీ యం. బుచ్చిరాజు గారి పర్యవేక్షణలో తాలూకా సీఐ కళా వెంకటరమణ గారు ఈరోజు (01-08-2026) మధ్యాహ్నం 1:00 గంటలకు నిమ్మనపల్లె నాలుగు రోడ్ల కూడలి (కదిరి - మదనపల్లె మెయిన్ రోడ్డు) వద్ద ఈ కేసులో ప్రధాన నిందితులైన ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ కేసుతోఇంకాఏమైనా సంబంధం ఉన్న ముద్దాయిలను తదుపరి దర్యాప్తులో అరెస్ట్ చేయనున్నట్లు తెలిపారు.

నిందితుల వివరాలు:

1. ఉప్పుతోళ్ళ శేఖర్ బాబు (ఏ -1): ల్యాండ్ బ్రోకర్.
2. గడియారం మురళి (ఏ -2):
3. గడియారం యర్రప్ప (ఏ -3):
4. గడియారం మణి (ఏ -4):
5. గడియారం రెడ్డెప్ప (ఏ -5):

ప్రజలకు జిల్లా ఎస్పీ గారి హెచ్చరికలు మరియు సూచనలు:

ప్రజలు భూములు కొనుగోలు చేసే ముందు సంబంధిత రెవెన్యూ రికార్డులు, పట్టాదారు పాసుపుస్తకాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు మరియు భూమి యాజమాన్య హక్కులను సంబంధిత అధికారుల వద్ద తప్పనిసరిగా ధృవీకరించుకోవాలి.

తక్కువ ధరకే విలువైన భూములు ఇప్పిస్తామని ఆశచూపే వ్యక్తులను గుడ్డిగా నమ్మకూడదు.

ఏమాత్రం అనుమానం వచ్చినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా రెవెన్యూశాఖ అధికారులను సంప్రదించి మోసాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ప్రజలకు సూచించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ యం. వెంకటాద్రి గారు, మదనపల్లె డీఎస్పీ శ్రీ యం. బుచ్చిరాజు గారు, తాలూకా సీఐ శ్రీ కళా వెంకటరమణ గారు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి వెంకటసుబ్బారెడ్డి భౌతికయానికి నివాళులర్పించిన చమర్తి జగన్మోహన్ రాజు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 1:**

ఇబ్రహీంపేటలోపర్యటిస్తూమొరంరెడ్డి వెంకటసుబ్బారెడ్డి(రిటైర్డ్ ఫారెస్ట్) భౌతిక గాయానికి శనివారంనివాళులు అర్పించిన రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమ్మర్థి జగన్మోహన్ రాజు ఇబ్రహీం పేటలో మొరం రెడ్డి వెంకటసుబ్బారెడ్డి రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ హార్ట్ హార్ట్ ఎటాక్ రావడంతో చనిపోవడం జరిగింది ఇబ్రహీంపేటలోవిషాదఅలుముకున్నాయి.

వెంకటసుబ్బారెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించి జగన్ మోహన్ రాజు టిడిపి నాయకులు పాల్గొన్నారరు.

ఈ కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఎంపీటీసీ సుబ్బారెడ్డి ,జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నర్సింహారెడ్డి,సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు,ఈశ్వరయ్య, రాజారెడ్డి, మౌలాలి ,రాజశేఖర్ యాదవ్ ,రాజా ,శంకర్, వెంకటయ్య ,బాల మునయ్య, ఐవారయ్య , బుజ్జి,మధు,జై సింహారెడ్డి,నరసింహారెడ్డి,రాజా,విశ్వనాథరెడ్డి,కొండారెడ్డి ,శివారెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు..

# జన హృదయ నేత బ్రహ్మారెడ్డికి ఘన స్వాగతం.. మాచర్ల ఇంటింటి ప్రచారంలో పోటెత్తిన ఆదరణ..









మాచర్ల: ఒకవైపు ఇంటింటికీ సంక్షేమం, మరోవైపు వీధుల్లో కళ్లముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూస్తున్న ప్రజలు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిందుకు ఇంటింటికీ వస్తున్న ఎమ్మెల్యే జూలకంటి ఘన స్వాగతం పలుకుతున్నారు. శనివారం పట్టణంలోని 12,22,24,25 వార్డుల్లో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం.., ప్రతి ఇంటికీ జూలకంటి కార్యక్రమానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వార్డులోని మహిళలు హారతులతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించి, రాష్ట్రంలో,నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ నగదును లబ్ధిదారులకు అందజేసి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, హౌసింగ్ ఏఈ మరియదాసు, మాచర్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మధుసూదన్ యాదవ్, పార్టీ నాయకులు మద్దిగపు వెంకటరామిరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, బృంగా రమణ, కొమెర అనంత రామయ్య, రెడ్యానాయక్, వజ్రం నాయక్, మంజుల వెంకటేశ్వర్లు, ముంజుల అంజి, అడవి రాముడు, శాంతి,నాగమణి, పచ్చిపాల అనురాధ, దుర్గా,లక్ష్మీ, బత్తుల నీలం రాజు, మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం, దేరంగుల దాసరయ్య, ఓర్సు నీలం రాజు, కొమెర శ్రీను, బత్తుల దుర్గారావు, బత్తుల మల్లిఖార్జున, బత్తుల వెంకటేశ్వర్లు, దేరంగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



**మొగల్తూరు ఆగస్టు 1 జనసముద్రం ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం మోలపర్రు శ్రీ మత్య నారాయణస్వామి వారి ఆలయము నందు శనివారం ఉదయం ఆలయ అర్చకులు ప్రణీత్ కుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో భీమవరం శ్రీకృష్ణ కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అన్న ప్రసాదమును స్వీకరించారు. కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ ఏర్పాటు చేశారు.

# నరసాపురం ఏరియా ఆసుపత్రిని ఆకస్మికత తనికి చేసిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్







**నరసాపురం ఆగస్టు 01 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఎమ్మెల్యే వైద్యులు, సిబ్బందితో మాట్లాడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలు, పరీక్షలు, మందులు తదితర సౌకర్యాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను మరింత మంది ప్రజలు వినియోగించుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని వైద్య అధికారులకు సూచించారు. అలాగే ప్రతి రోగికి నాణ్యమైన, మానవీయ సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

# చలో పాడేరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలిఆదివాసి జేఏసీ పిలుపు



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్. తేది ఆగస్టు 1**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం మర్రివాడ గ్రామస్తులకు ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు 7న పాడేరులో అఖిల భారత ఉద్యోగుల సంఘం, ఆదివాసి జేఏసీ సంయుక్తంగా నిర్వహించనున్న చలో పాడేరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆదివాసీల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ, షెడ్యూల్డ్ ఏరియాల్లో చట్టాల సమర్థ అమలు, గిరిజనుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆదివాసి యువత, విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలియజేయాలని కోరారు. ఈ మేరకు మండలంలోని గ్రామ గ్రామాన అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నామని తెలిపారు. ఆదివాసీల ఐక్యతతోనే తమ హక్కులను పరిరక్షించుకోవడం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ చలో పాడేరు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షుడు ఎస్. అశోక్ లాల్, సభ్యుడు కే. సోమునాయుడు, మర్రివాడ మాజీ సర్పంచ్ పి. తాతారావు, గ్రామ పెద్దలు, యువకులు, ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాలా బాద్ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన చమర్తి జగన్మోహన్ రాజు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 1:**

ఒంటిమిట్ట మండలం సాలాబాద్ పంచాయతీ లో శనివారం పర్యటిస్తూ రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ,ముందుగా సాలాబాద్ గ్రామ సచివాలయాన్ని విజిట్ చేసి పంచాయతీ సెక్రెటరీ జానకి గారిని సచివాలయంలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అదేవిధంగా సంక్షేమ పథకాలకు సచివాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చమర్తి జగన్మోహన్ రాజు సచివాలయ అడ్మిన్ జానకికి తెలియజేశారు..

సాలాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే తాగునీటి సమస్య మరియు రోడ్డు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని ఇన్చార్జి తెలియజేశారు..

పంచాయతీలో ప్రతి పేదవారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్,తల్లికి వందనం,దీపం -2 పథకం సబ్సిడీ వంటి ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే ప్రతి ఒక్కరికి సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా మీరు కొనసాగాలని కోరారు..

సచివాలయం సిబ్బంది ప్రతి ఒక్కరు పై జగన్ మోహన్ రాజు సంతోష వ్యక్తం చేశారు.పంచాయతీ విజిట్ కార్యక్రమంలో పాల్గొన్నవారు ముద్దు కృష్ణారెడ్డి,బొబ్బిలిరాయుడు,ప్రతాప్‌రెడ్డి,బుజ్జి,నల్గొండ వెంకటసుబ్బారెడ్డి,బాలమునయ్య,మధు,శ్రీనివాసులు రెడ్డి ,సుబ్రహ్మణ్యం నాయుడు, చెంగల్ రాయుడు తదితరులు పాల్గొన్నారు..



# మాచర్ల పట్టణంలో జరిగిన సామాజిక పెన్షన్ల పంపిణీ







**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 1:**

ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మాచర్ల పట్టణంలోని రాయవరం రోడ్డు లో గల చెన్నకేశవ కాలనీ లో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆగష్టు నెలకు సంబంధించిన ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమం లో మాదినేటి శాంతి, ఆలేటి వాసు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం ,ఆగస్టు 2,2026

# విలేకరిపై దుర్భాషలు.. పోలీసులకు ఫిర్యాదు.






- సమాజంలో విలేఖరులకు గౌరవం ఉందా?
- వార్త రాయినందుకు విలేఖ రిపై అసభ్యంగా మాట్లాడిన ఎమ్మార్పీఎస్ హరీష్.
- బాధిత విలేఖరి జిల్లా పోలీస్ అధికారులకు ఫిర్యాదు.

**కుందుర్పి, ఆగస్టు 01, (జనసముద్రం న్యూస్):**
కుందుర్పి మండలానికి చెందిన జనసముద్రం విలేకరి ఆనంద్ కుమార్‌పై అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు . బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, జూలై 27వ తేదీ సోమవారం సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో నిజవళ్ళి గ్రామానికి చెందిన హరీష్ అనే వ్యక్తి తనను తీవ్రంగా అవమానించే విధంగా మాట్లాడాడని ఆరోపించారు. బెల్ట్ షాపులపై వార్త ఎందుకు రాయలేదని ప్రశ్నిస్తూ దుర్భాషలాడడంతో పాటు తన మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించాడని ఆనంద్ కుమార్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతతో విలేకరిగా పనిచేస్తున్న తనను అవమానించడం తీవ్ర మానసిక వేదనకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత వ్యక్తి నుంచి తనకు ప్రాణహాని కూడా ఉందని తెలిపారు.
ఈ విషయం పై కళ్యాణదుర్గం సీఐకి, అనంతపురం జిల్లా ఎస్పీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు బాధిత విలేకరి తెలిపారు . ఫిర్యాదును స్వీకరించిన అధికారులు ఘటనపై విచారణ జరిపి చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు సమాచారం. విలేకరులపై దూషణలు, బెదిరింపులను అరికట్టాలని విలేఖరులు కోరుతున్నారు .

# ద్వారకాతిరుమలలో ఘనంగా ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ద్వారకాతిరుమల సెక్టార్, ద్వారకాతిరుమల 1 అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. సెక్టార్ సూపర్వైజర్ టి. మేరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భిణీలు, బాలింతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ టి. మేరి మాట్లాడుతూ.. ఆగస్టు 1 నుండి ఆగస్టు 8 వరకు ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. సుస్థిరమైన జీవితానికి తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు పట్టించాలని, తేనె లేదా ఇతర ఏ ఆహార పదార్థాలు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. పుట్టిన మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని, దీనివల్ల



శిశువులో రోగనిరోధక శక్తి పెరిగి తెలివితేటలు వృద్ధి చెందడంతో పాటు తల్లికి–బిడ్డకు మధ్య అనుబంధం బలపడుతుందని వివరించారు. హెల్త్ డిపార్ట్మెంట్ పి హెచ్ ఎన్ ఎన్. లక్ష్మి మాట్లాడుతూ.. చిన్న వయస్సులో ఆడపిల్లలకు వివాహాలు చేయడం వల్ల తల్లులకు సరైన అవగాహన ఉండటం లేదని, ప్రతి ఒక్కరూ 20 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని సూచించారు. అప్పుడే బిడ్డ పోషణపై పూర్తి స్పష్టత వస్తుందన్నారు. ఉద్యోగం చేసే స్త్రీలు తల్లిపాలను భద్రపరిచే (స్టోరేజ్ చేసే) విధానంపై అవగాహన కల్పించారు. తల్లిపాలు ప్రకృతి ప్రసాదించిన అమూల్య వరం అని, ప్రతి బిడ్డకూ వీటిని అందించాలని కోరారు.అనంతరం గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# వింజమూరు బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ.

## ఘనంగా “ఇంటింటికి తెలుగుదేశం“- పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..!

**నెల్లూరు, ఆగస్టు 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
వింజమూరు మండలం, బీసీ కాలనీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని అర్హులైన వితంతువులు, వికలాంగులు, వృద్ధాప్య పెన్షన్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.
అనంతరం “ఇంటింటికి తెలుగుదేశం“ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇంటింటికీ వెళ్లి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం



అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, వివిధ రంగాల్లో సాధించిన ప్రగతి, గ్రామాల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు సవివరంగా వివరించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను తెలియజేస్తూ, ప్రజల సమస్యలను ఓర్పుగా విని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## - జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు



**నెల్లూరు, ఆగస్టు 1, జన సముద్రం జిల్లా ప్రతినిధి**
నెల్లూరుజిల్లాలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ఆదేశించారు.
శనివారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ప్రధాన వేడుకలతో పాటు జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో స్వాతంత్ర దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేడుకల వేదికను ఆకర్షణీయంగా అలంకరించడంతో పాటు అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.
విద్యార్థులు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని చాటేలా, ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండాలని, ఇందుకు సంగీత కళాశాల, విద్యాశాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే శకటాల ప్రదర్శన, శాఖల స్టాల్స్ వినూత్నంగా ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వివరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రతి శాఖ నుంచి ఐదుగురు అధికారుల పేర్లను ఈ నెల 7వ తేదీలోగా డీఆర్‌ఓకు పంపించాలని, అలాగే శాఖల ప్రగతి నివేదికలను చీఫ్ ప్లానింగ్ అధికారికి వెంటనే సమర్పించాలని ఆదేశించారు.
స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం సమష్టిగా కృషి చేసి, ప్రజలకు చిరస్మరణీయమైన వేడుకలను అందించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో డీఆర్‌ఓ విజయ్ కుమార్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ పాఠశాలలో రాజ్యాంగ బోధన తప్పనిసరి చేయాలి

## విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచాలి



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 1**
ప్రతి ప్రభుత్వ పాఠశాలలో రాజ్యాంగ బోధనను తప్పనిసరి చేయాలని జై భీమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అల్లూరి జిల్లా ఇన్‌చార్జి వి. రామకృష్ణ (ఆర్కే) ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాస్వామ్యానికి పునాది అయిన భారత రాజ్యాంగంపై చిన్నప్పటి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఉపాధ్యాయులకు రాజ్యాంగంపై శిక్షణ ఇచ్చి విద్యార్థులకు బోధిస్తే సమాజంలో చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. చదువుతో పాటు రాజ్యాంగ విలువలు, పౌర బాధ్యతలు తెలుసుకున్న విద్యార్థులే బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో యోగా బోధకులను ఏర్పాటు చేసినట్లే రాజ్యాంగ బోధకులను కూడా నియమించాలని, ఈ దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వి. రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# 10వ వార్డులో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, ఆగష్టు 1;**
మాచర్ల పట్టణంలోని పదో వార్డు నందు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు ఆగష్టు నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మహిళా నాయకురాలు వేముల మంగమ్మ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బత్తుల రమణయ్య, 10వ వార్డు 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాష, వార్డు నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ రెండేళ్ల ప్రగతి ప్రచారం

## - ఇంటింటికీ తెలుగుదేశం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఆగష్టు 1;**
రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన లో అందించిన అభివృద్ధి, సంక్షేమం, విజయాలను వివరిస్తూ మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణం లోని 281వ బూత్ లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ‘డోర్–టు–డోర్‘ ప్రచారం అత్యంత ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రతి ఇంటికి వెళ్తూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, నాగరాజు రాజధాని శీను, మన్నూరి యేసయ్య, బూత్ కన్వీనర్ కటికల దుర్గాప్రసాద్, కారంపూడి కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 1 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం అప్పనపల్లి వాస్తవ్యులు జి సత్య భాస్కర్ కుటుంబ సభ్యులు రూ.1,03,516/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈవో ఎం ఎస్ ఎల్ శ్రీనివాస్ దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# నేడు ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి సుడిగాలి పర్యటన.



- రూ 7.49 కోట్ల నిర్మాణాలకు ప్రారంభోత్సవం..!
- రూ. 1. 93 కోట్లకు శంకుస్థాపనలు..

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, ఆగష్టు 1;:**
నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల నిమిత్తం నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం సుడిగాలి పర్యటన చేయనున్నట్లు శాసన సభ్యుల వారి కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. రెంటచింతల,వెల్దుర్తి,మాచర్ల మండలాల పరిధిలో దాదాపు రూ. 7.49 కోట్ల నిధులతో నిర్మించిన పలు భవనాలకు జరిగేప్రారంభోత్సవాల్లో పాల్గొంటారని పేర్కొంది. అలానే రెంటచింతల మండలం పరిధిలోని గోలి గ్రామంలో రూ. 1.93 కోట్ల నిధులతో నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేసి, అనంతరం రెంటాల గ్రామంలో టిడిపి వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించింది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

## మృతుడు కుటుంబ సభ్యులను మాజీమంత్రి కాకాని పరామర్శ.



**నెల్లూరు, ఆగస్టు 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలం తాళ్లపూడి గ్రామం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ ఖాదర్ భాషా తనయుడు షేక్ షఫీ ఆకస్మిక మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మృతుడు కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి ఘన నివాళులర్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వెంట పార్టీ అధ్యక్షుడు ఎం విష్ణువర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం.,

**పుల్లల చెరువు ఆగస్టు 2, జనసముద్రం న్యూస్.**



పుట్టిన బిడ్డకు తల్లి పాలు అమృతంతో సమానమని అంగన్వాడీ సూపర్వైజర్ కే. వి. సుబ్బమ్మ అన్నారు. మండలంలోని నాయుడుపాలెం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను సూపర్వైజర్ సుబ్బమ్మ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బమ్మ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు మెరుగైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని ఆమె అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని ఆమె తెలిపారు. అందరూ తమ పిల్లలను అంగన్వాడి కేంద్రా నికి తొలి పలుకులు, తొలి నడక అందించే శక్తీ అంగన్వాడి సిబ్బంది కి ఉందని అన్నారు. ఆ విధంగా ప్రభుత్వాలు అంగన్వాడీ సిబ్బంది కి శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి గర్భిణీ బిడ్డలు పుట్టిన వెంటనే తల్లిపాలు అందించడం వల్ల బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన వివిధ వైరల్ ఇన్ఫెక్షన్లు తొలగిపోతాయని ఆమె డెమో ఇచ్చి చూపించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాదీ కార్యకర్తలు జయమ్మ, ప్రసన్న, కాశమ్మ, సార్డ్ సంస్థ మేనేజర్ మహాలక్ష్మి ధర్మానాయక్, ఆశా కార్యకర్త వెంకటమ్మ, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లి వారోత్సవాల ప్రారంభం

### - కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హైమావతి




**జన సముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు1:( కోహెడ ప్రసాదరావు)**

ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు జరగనున్న సందర్భంగా ఇందుకు సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ హైమావతి విడుదల చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో శనివారం రోజున అధికారిక ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించి వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఈ ఏడాది ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రధాన లక్ష్యంగా సుస్థిరమైన జీవితం ప్రారంభించడానికి తల్లిపాలు ఫలితాన్నిస్తున్న చర్యలను మరింత బలోపేతం చేయటం గా నిర్ణయించ బడిందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెల్లడించారు. పుట్టిన గంటలోపు తల్లిపాలు ప్రారంభించడం మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వడం, వయసుకు తగ్గ అనుబంధ పోషకాహారాలతో పాటు రెండేళ్లు లేదా ఇంతకంటే ఎక్కువ కాలము తల్లిపాలనుకొనసాగించడం ,ప్రతి శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అత్యంత అవసరమవుతుందని వివరించారు. తల్లిపాలపై ప్రతి కుటుంబంలో అవగాహన పెంపొందించి తల్లులకు అన్ని విధాల సహకారము అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, గర్భిణి లు, బాలింతలు అలాగే కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలు అలాగే ఆసుపత్రిలో తల్లిపాల ప్రోత్సాహ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి శారద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా విద్యాధికారిగ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు

## రిటైర్డ్ ఎంపీడీవో తౌటురామిరెడ్డి మరణం బాధాకరం



**జనసముద్రం న్యూస్ ,కోహెడ, ఆగస్టు 1:(కోహెడ ప్రసాదరావు)**

రిటైర్డ్ ఎంపీడీవో తౌటురామ్ రెడ్డి మరణం బాధాకరమని పంచాయతీరాజ్ మినిస్టర్ ఉద్యోగుల సంఘం భూపాల్ పల్లి జిల్లా శాఖ అధ్యక్షుడు, ఎంపీపీ కార్యాలయ పర్యవేక్షకులు రామక రవీందర్ అన్నారు. కరీంనగర్ సమీపంలోని కొక్కర కుంట గ్రామంలో శనివారం రోజు స్వర్గీయ రామ్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమం కుకుటుంబ సభ్యులను ఓదార్చారు.నిబద్ధతగల నిజాయితీగల వృత్తి ధర్మాన్ని కర్తవ్యం గా పనిచేసే వ్యక్తి అని రాంరెడ్డి సేవలను కొనియాడారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఎంతో నిబద్ధతతో పనిచేశారని, అలాగే చిగురుమామిడి మండలంలో ఆరోగ్య కేంద్రాన్ని ఆనాటి మండలాధ్యక్షులు చాలా వెంకట్ రెడ్డి సూచన ప్రకారం పనికి ఆహార పథకం కింద 60% కాంట్రిబ్యూషన్ తో భవనాన్ని నిర్మించడంలో ఎంతో కృషి చేశారని,జన్మభూమి కార్యక్రమం లాంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో ఎంతో పట్టుదలతో పనిచేసి రాష్ట్ర పరిశీలకుల జిల్లా అధికారుల ప్రజా ప్రతినిధుల తో పలు ప్రశంసలు పొందినారని గుర్తు చేశారు. అంతేగాకుండా మండలంలోని ఉద్యోగులతో ఉపాధ్యాయులతో ప్రజాప్రతినిధులతో ప్రజలతో మమేకమై అందరి హృదయాలలో చోటు సంపాదించిన రిటైర్డ్ ఎంపీడీవో రామ్ రెడ్డి అనారోగ్య కారణం చే మరణించడం బాధాకరంగా పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు .మాజీ శాసనసభ్యులు మూడుమార్లు చిగురుముడి మండల పరిషత్ అధ్యక్షులుగా పనిచేసిన చాడ వెంకట్ రెడ్డి రామ్ రెడ్డి మృతి పట్ల విచారం వ్యక్తం చేసారు . మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామక రవీందర్ మాట్లాడుతూ, గతంలో ఎంపీడీవో గా పనిచేసిన రాంరెడ్డి మృతి అప్పట్లో బాధాతాప్త హృదయముతో ఉన్నట్లు తెలిపారు. ఆయనతో పనిచేసిన కాలంలో ఆయన క్రమశిక్షణ ఉద్యోగ విధుల్లో నిబద్ధత తనకు తర్వాతి కాలము ఎంతో ఉపయోగపడిందని కొనియాడారు. మాజీ ఎంపీడీవో ఐత కైలాసం, మాజీ సూపరిండెంట్ కాజా మొహీనుద్దీన్ పలువురు ఉద్యోగులు స్వర్గీయ రామ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలను నివాళు లర్పించారు.

## కూటమి ప్రభుత్వ పాలనకు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్న ప్రభుత్వంరాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**నెల్లూరు, ఆగస్టు 1, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



మర్రిపాడు, సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తోందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖమంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.

మర్రిపాడు మండలంలో శనివారం సామాజిక పింఛన్ల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు, విద్యార్థులతో సహపంక్తి భోజనం, రెండేళ్ల నమ్మకం,అభివృద్ధి, సంక్షేమ విజయోత్సవ సభ తదితర కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పింఛన్.. లబ్ధిదారులతో ఆప్యాయంగా మమేకంలిమంత్రి ఆనం శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీతో తన పర్యటనను ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే పింఛన్ అందుతుండటంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

రూ.3.95 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం అనంతరం మంత్రి మర్రిపాడులో మొత్తం రూ.3.95 కోట్ల (రూ.395.30 లక్షలు) విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.

ఈ సందర్భంగా:ఎస్సీ కాలనీలో రూ.61.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 64 సోలార్ ప్యానెల్ యూనిట్లను ప్రారంభించారు.

రూ.55 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ప్రారంభించారు.రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రజలకు అంకితం చేశారు.రూ.2.54 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల భవనం, ఆధునిక ల్యాబ్‌లను ప్రారంభించారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని మంత్రి తెలిపారు.

తల్లిపాలే శిశువుకు అమృతంమర్రిపాడు పర్యటనలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న మంత్రి గర్భిణులను ఆశీర్వదించి సారె అందజేశారు. తల్లిపాలే శిశువుకు సంపూర్ణ పోషకాహారం, తొలి రోగనిరోధక శక్తికి మూలమని పేర్కొన్నారు. పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వడం, తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే అందించడం ప్రతి తల్లి బాధ్యత అని సూచించారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ఆరోగ్యవంతమైన భావితరం నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు.

విద్యార్థులతో సహపంక్తి భోజనంఅనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొని మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం

చివరిగా నిర్వహించిన రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమ విజయోత్సవ సభలో మంత్రి మాట్లాడుతూ, విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణల ద్వారా యువతను ప్రపంచ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలన్న లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పాలన కొనసాగుతోందని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 25 నెలలు పూర్తయ్యాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన సామాజిక పింఛన్లు నిరంతరాయంగా ఇంటి వద్దకే అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం పెన్షన్ల పెంపులో విఫలమైతే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి నెల నుంచే హామీ ఇచ్చిన మేరకు పెన్షన్లు పెంచి, బకాయిలను కూడా చెల్లించి మాట నిలబెట్టుకుందని గుర్తు చేశారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, చెప్పిన మాట నిలబెట్టుకునే నాయకత్వమే కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి బలమని, ఇదే స్ఫూర్తితో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని అన్నారు. మంత్రి పర్యటనలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,






**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగష్టు 1, 2026:**

ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారిగా పని చేస్తూ పదవీ విరమణ పొందుతున్న దొంతవేని వెంకటేశ్వర్ రావు దంపతులను జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, ఆసిఫాబాద్ జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా అధికారులతో కలిసి శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొంతవేని వెంకటేశ్వర్ రావు విధులలో నిబద్ధతతో పని చేసి సేవలు అందించారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి విధులలో చేరిన రోజునే పదవీ విరమణ రోజు కూడా నిర్ణయించడం జరుగుతుందని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని, పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.

ఇంచార్జి జిల్లా పంచాయతీ అధికారిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनसमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
www.janasamudram.com
www.epaper.janasamudram.com
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram